www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
సోమవారం 23 డిసెంబర్ 2024
సంపుటి :06 సంచిక : 205 , పేజీలు : 12 వెల:రూ.5/-
తెలుగు దినపత్రిక
TELANGANA, ANDHRA PRADESH



## మెరుగైన విద్య, వైద్యం, సామాజిక భద్రత కల్పించడమే ప్రభుత్వ ధ్యేయం

- రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ
- రెంజల్ లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రారంభోత్సవం చేసిన మంత్రి

**నిజామాబాదు జిల్లా వెలుతురు డిసెంబర్ 22:** నిజామాబాదు జిల్లా రెంజల్ మండల కేంద్రంలో 6 లో..



## సీఎం రేవంత్ రెడ్డి ని కలిసిన ఎంపీ అరవింద్

- ఎంపీ తో పాటు ఎమ్మెల్యే సంజయ్ కుమార్, కాంగ్రెస్ నేత రోహిన్ రెడ్డి లు

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 22:** జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం నాడు నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో నెలకొన్న పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ని వారు ఆయా నియోజక వర్గాలకు సంబంధించిన సమస్యలను, అభివృద్ధి పనులను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ,జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ లతో పాటుగా హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అంబర్ పేట్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రోహిన్ రెడ్డి లు ఉన్నారు,

## నేటి విద్యార్థులే రేపటి భవిష్యత్తుకు పునాదులు

- రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ
- కొల్చారం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను సందర్శించిన గవర్నర్
- విద్యార్థినులతో ముఖాముఖిలో పాల్గొన్న గవర్నర్
- సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించిన విద్యార్థినులు
- గవర్నర్కు ఘన స్వాగతం పలికిన స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి





**కొల్చారం, వెలుతురు న్యూస్ డిసెంబర్22:** రాష్ట్ర గవర్నర్ ఆదివారం మెదక్ జిల్లాను సందర్శించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజా ఆయన ఘన స్వాగతం పలికారు. మొదటగా గవర్నర్ జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణంలో నూతనంగా నిర్మించబడిన కలెక్టర్ కార్యాలయాన్ని సందర్శించారు. అనంతరం 100 ఏళ్ల ఘన చరిత్ర కలిగిన మెదక్ చర్చిని గవర్నర్ దర్శించుకున్నారు. చర్చి ప్రెస్ బీటరీ ఇంచార్జ్ శాంతయ్య ఇతర పాస్టర్లతో కలిసి గవర్నర్ కు ఘన స్వాగతం పలికారు. గవర్ మెదక్ చర్చిని దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం మండల కేంద్రమైన కొల్చారం లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మార్చ్ ఫాస్ట్ తో గవర్నర్కు ఘన స్వాగతం పలికారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని గవర్నర్ దీపాలు వెలిగించి ప్రారంభించారు. విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. 6 లో..

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### - మంత్రి పొన్నం

### వేములవాడ వ్యవ సాయ మార్కెట్ కమిటీ పాలక మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి



(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 22:** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్ ,ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ , వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు,మార్కెట్ కమిటీ చైర్మన్ రెండు రాజు వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ లతో జిల్లా వ్యవసాయ అధికారి ప్రమాణ స్వీకారం చేయించారు, ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గానికి చైర్మన్ రాజు, వైస్ చైర్మన్ రాకేష్ లకు శుభాకాంక్షలు తెలిపారు. వేములవాడ నియోజకవర్గంలో ఆది శ్రీనివాస్ నాయకత్వంలో రైతాంగానికి ఎక్కడ ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నారని మంత్రి ప్రభాకర్ అన్నారు, శాసనసభలో జరిగిన అంశాలు అన్ని మీరు ప్రత్యక్షంగా చూసి ఉన్నారని తెలిపారు,ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు, బాధ్యతగల ప్రతిపక్షంగా వ్యవహరించాల్సింది పోయి ప్రభుత్వంపై బట్ట కాల్చి మీద వేస్తున్నారని పొన్నం విమర్శించారు, మొన్నటి వరకు ధరణి పేరుతో ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నాం.ఇప్పుడు ధరణి ప్లేస్ లో భూమాతను తీసుకొస్తున్నామన్నారు, ధరణి బంగాళాఖాతంలో వేస్తామని చెప్పాము. ధరణి బంగాళాఖాతంలో పడింది.భూమాత మొదలైందని మంత్రి తెలిపారు,భవిష్యత్తులకు రైతులకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా హైదరాబాద్ , ఇతర జిల్లా కలెక్టర్ లకి మాత్రమే పరిమితం క్షేత్రస్థాయిలో కూడా సమస్యలను పరిష్కారం చేసుకోవడానికి నిన్న శాసనసభలో భూమాత బిల్లు ఆమోదం పొందిందని మంత్రి తెలిపారు,

**జనవరిలో సంక్రాంతి తర్వాత రైతు భరోసా వేస్తాం**

వ్యవసాయం చేయని వారికి రియల్ ఎస్టేట్, గుట్టలకి తప్ప మిగతా రైతాంగానికి రైతు భరోసా వేస్తామని ముఖ్యమంత్రి తెలిపారని మంత్రి తెలిపారు.వేములవాడలో సహకార బ్యాంకు ప్రారంభోత్సవ సమయంలో చెప్పిన విధంగా ఆర్థిక పరిస్థితి దృశ్య మా మనసు నిండా రైతులకు ఒక్క రూపాయి కూడా బకాయి లేకుండా చేయాలని ఆలోచన 6 లో..

## విశ్వశాంతి మహాయాగ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయల్ శంకర్ దంపతులు



**ఆదిలాబాద్ వెలుతురు డిసెంబర్ 22:** ఆదిలాబాద్ లో డైట్ మైదానంలో విశ్వశాంతి మహాయాగ మహెూత్సవం అత్యంత వైభవోపేతంగా ప్రారంభమయింది. శ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామిజి నేతృత్వంలో జరుగుతున్న విశ్వశాంతి మహాయగ మహెూత్సవంలో భాగంగా చతుర్వేద పూర్వక మహా గణపతి, తొలిరోజు వివిధ పూజాది కార్యక్రమాలను శాస్త్రోక్తంగా చేపట్టగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ సతీమని పాయల్ ఉమ గారు పూజల్లో పాల్గొన్నారు ఎమ్మెల్యే పాయల్ శంకర్ ప్రత్యేక పూజల్లో పాల్గొని వేద పండితుల ఆశీర్వచనాలను స్వీకరించారు. లోక కల్యానార్థం విశ్వశాంతి మహా యాగాన్ని అత్యంత వైభవంగా నిర్వహించడం జిల్లా ప్రజల అదృష్టంగా భావిస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు.

## అల్లు అర్జున్ కు కేంద్ర మంత్రి బండి సంజయ్ బాసట

- అల్లు అర్జున్ వ్యక్తిత్వాన్ని హననం చేసేలా సీఎం వ్యాఖ్యలున్నాయి
- తెలుగు సినిమా ఇండస్ట్రీపై పగ బట్టినట్లుగా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారు
- "సంధ్య" ఘటనలో మహిళ మరణాన్ని ప్రతి ఒక్కరూ ఖండించారు
- శ్రీతేజ్ కోలుకోవాలని ప్రతి ఒక్కరూ కోరుకోవడంతోపాటు అందరూ ఆ కుటుంబానికి బాసటగా నిలిచారు..
- సమస్య ముగిసిన తరువాత అసెంబ్లీలో ఎంఐఎం సభ్యుడితో ప్రశ్న అడిగించుకుని సినిమా లెవల్ లో కథ అల్లి మళ్లీ సమస్యను సృష్టించడం సిగ్గు చేటు
- ఎంఐఎం తో కలిసి పక్కా ప్రణాళిక ప్రకారం పవిత్రమైన అసెంబ్లీ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వం సినిమా ఇండస్ట్రీని దెబ్బతీసే కుట్ర చేస్తోంది



- ఎంఐఎం ఐరన్ లెగ్ పార్టీ....
- గతంలో బీఆర్ఎస్ పంచన చేరి ఆ పార్టీని నిండా ముంచింది
- ఆ పార్టీని నమ్ముకుంటే కాంగ్రెస్ కు అదే గతి పడుతుంది
- మీ ప్రభుత్వ నిర్లక్ష్యం గురుకులాల్లో విషాహారం తిని విద్యార్థులు చస్తుంటే ఏనాడైనా పరామర్శించారా?

7 లో..

## అల్లు అర్జున్ వచ్చేందుకు థియేటర్ వాళ్లు దరఖాస్తు చేస్తే తిరస్కరించాం : సీపీ

- సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనపై సీపీ ప్రెస్ మీట్
- అల్లు అర్జున్ ఫ్యాన్స్ కు అభివాదం చేస్తూ వెళుతున్న వీడియో విడుదల
- ఇది చూసిన తర్వాతైనా మీకు అర్థం కావడం లేదా అంటూ సీపీ వ్యాఖ్యలు



6 లో..

## టీజీవో కేంద్ర కమిటీ కార్యనిర్వాహక కమిటీ సభ్యునిగా టి.లక్ష్మణ్ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 22:** తెలంగాణ గజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం జరిపిన విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో టి.జి.ఓ కేంద్ర కమిటీ విస్తరణలో భాగంగా టి.లక్ష్మణ్ గౌడ్ ఇన్స్పెక్టర్ ని టి.జి.ఓ కేంద్ర కమిటీలో కార్యనిర్వాహక కమిటీ సభ్యునిగా నియమించారు. ప్రస్తుతం రాష్ట్ర ఆబ్కారీ శాఖ గజిటెడ్ అధికారుల సంఘంలో ట్రెజరర్ గా కొనసాగుతున్నారు.

టి.జి.ఓ సంఘంలో 2009 నుండి నిబద్ధతతో పనిచేసినందుకు లభించిన గుర్తింపు అని తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. నన్ను అభినందించి ప్రోత్సహించిన ఉద్యోగ సంఘాల నాయకులకు, తోటి ఉద్యోగులకు మరియు శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పేద ప్రజల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా
# ముఖ్యమంత్రి సహాయ నిధి...

• పిసిసి కార్యదర్శి, కో ఆప్షన్ సభ్యులు గాలి బాలాజీ...



**కూకట్ పల్లి డిసెంబర్ 22 వెలుతురు:**

రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని పిసిసి కార్యదర్శి, కో ఆప్షన్ సభ్యులు గాలి బాలాజీ అన్నారు. కేపీ హెచ్ బి కాలనీ కి చెందిన కాకర భవిష్ తేజ్ కు ఇటీవల ఆపరేషన్ జరుగగా ముఖ్యమంత్రి సహాయానిది నుండి సహాయం కోరగా గాలి బాలాజీ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకువెళ్లడంతో వారి సిఫార్సు మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎం సహాయ నిధికి కేటాయించారు. ఈ మేరకు ఆదివారం కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో టెంపుల్ బస్టాప్ వద్ద గాలి బాలాజీ చేతుల మీదుగా లబ్ధిదారులకు మంజూరైన చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా గాలి బాలాజీ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క లు నిరుపేదల అభివృద్దే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలకు రూపకల్పన చేస్తున్నారని తెలిపారు. పేదవాళ్ళు ఎవరైనా వైద్య సహాయం కొరకు ఇబ్బందులు పడకుండా స్థానిక కాంగ్రెస్ నాయకులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు రాజేష్ గౌడ్, మైనార్టీ నాయకులు ముఖ్దూమ్, రేవంతన్న సైన్యం పి అర్ నాయుడు, లడ్డు సాయి, యువజన కాంగ్రెస్ కెపిహెచ్బి డివిజన్ వైస్ ప్రెసిడెంట్ భార్గవ్, షకీల్, రమణ కాకర, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక, శారీరక
# ఉల్లాసానికి దోహదం..

**కూకట్ పల్లి డిసెంబర్ 22 వెలుతురు:**



క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసానికి దోహదడతాయని, క్రీడా స్ఫూర్తితో పోటీల్లో క్రీడాకారులు పాల్గొనాలని జగద్గిరిగుట్ట సర్కిల్ ఇన్ స్పెక్టర్ నర్సింహా అన్నారు. నెహ్రూ యువ కేంద్ర భారత్ ప్రభుత్వం రంగారెడ్డి శాఖ, శేరిలింగంపల్లి బ్లాక్, వివేకానంద యూత్ అసోసియేషన్ సంయుక్తంగా బాలకృష్ణ హై స్కూల్ మైదానంలో నెహ్రూ యువ కేంద్ర భారత్ సభ్యులు కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీలకు ముఖ్యఅతిథిగా స్థానిక జగద్గిరిగుట్ట సర్కిల్ ఇన్ స్పెక్టర్ నర్సింహా, జిల్లా ఎన్ వై కే ఆఫీసర్ ఐజయ్య , ఎస్ ఎస్ డి స్కూల్ చైర్మన్ రవీందర్ రావు లు హాజరై ఆదివారం క్రీడలను ప్రారంభించి క్రీడాకారులను ప్రోత్సహించారు. అనంతరం క్రీడలు నిర్వహించి గెలుపొందిన క్రీడాకారులకు బాలకృష్ణ హై స్కూల్ కరెస్పాండెంట్ బాలకృష్ణ చేతుల మీదుగా బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ నరేందర్ రెడ్డి, నర్సింగ్ యాదవ్, నర్సింహా చారి ఆంజనేయులు, సురేష్, చాంద్ పాషా, రాజు సాయి, యువజన సంఘాల సభ్యులు, పాఠశాలల యాజమాన్యాలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.ం

## ఆటో కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం
# 12వేలు చెల్లించాలి

- ఏ ఐ ఆర్ టి డబ్ల్యూ ఎఫ్



**వెలుతురు న్యూస్ నూతన్ కల్. డిసెంబర్ 22**

రాష్ట్ర శాసనసభ ఎన్నికల సందర్భంగా ఆటో కార్మికులకు సంవత్సరానికి పన్నెండు వేల రూపాయలు హామీని కాంగ్రెస్ పార్టీ అమలు చేయాలని తెలంగాణ పబ్లిక్ & ప్రైవేట్ రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయు –ఏ ఐఆర్ టి డబ్ల్యూ యఫ్ ల అనుబంధం )సూర్యాపేట జిల్లా కార్యదర్శి యం. రాంబాబు. రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నాడు నూతన్ కల్ మండలం చిల్పకుంట గ్రామంలో ఆటో, ట్రాక్టర్, లారీ, కార్ కార్మికుల సమావేశం పంతం వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలను మండల కేంద్రాలకు చేర వేయటం లో ఆటో కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఇలాంటి కార్మికులకు ప్రభుత్వాల నుండి ఎలాంటి ప్రయోజనం పొంద లేక పోతున్నారని అన్నారు. ప్రధాన రహదారుల్లో మహిళలకు ఉచిత బస్ వలన ఆటో కార్మికుల ఉపాధి దెబ్బతిని అదాయాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. డిజిల్, పెట్రోల్ గ్యాస్ ధరలు, నిత్యావసర వస్తువుల ధరలు, పెరిగి పోవటం వలన ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రవాణా కార్మికులకు సామాజిక సంక్షేమ బోర్డు కొరకు ఫెడరేషన్ నిరంతరం ప్రభుత్వాలపై పోరాటాలు చేస్తుందన్నారు. ట్రాన్స్ పోర్ట్ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కొరకు ఐక్య పోరాటా లకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బొజ్జ.శ్రీనివాస్, ఇరుగు రమేష్,శివారెడ్డి, పంతం సురేష్, విజయ్ రెడ్డి, బత్తుల తిరుమలేష్,బత్తుల. వెంకన్న , జటంగి లింగయ్య,కందగట్ల సోమయ్య,బొల్లెద్దు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## మఠంపల్లి లో కొత్తగా ఏర్పాటు కానున్న
# వ్యవసాయ కళాశాల

- మఠంపల్లి మండలంలో కళాశాల ఏర్పాటుకు జరుగుతున్న ప్రయత్నాలు
- 100 ఎకరాలలో ఏర్పాటు కానున్న వ్యవసాయ కళాశాల
- భూ సేకరణ లో ప్రభుత్వ అధికారులు
- భూ సేకరణ ప్రక్రియ అనంతరం కళాశాల ఏర్పాటుకు ప్రభుత్వ అనుమతి
- మఠంపల్లి మండల ప్రజల హర్షం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇలాకా కావడం తో భూ సేకరణ ప్రక్రియ వేగవంతం

(రాపర్తి భాస్కర్ గౌడ్)



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 22:**

తెలంగాణ రాష్ట్రంలో మరో నూతన వ్యవసాయ కళాశాలను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం సూర్యాపేట జిల్లాలోని హుజూర్నగర్ నియోజక వర్గంలోని మఠంపల్లి మండలం లో వ్యవసాయ కళాశాల ఏర్పాటుకు 100 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించింది. అయితే భూమి సేకరించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు,అధికారుల భూ సేకరణ ప్రక్రియ పూర్తయిన వెంటనే అధికారులు ప్రభుత్వం కు నివేదిక పంపనున్నారు. నివేదిక వచ్చిన తర్వాత ప్రభుత్వం వ్యవ సాయ కళాశాల ను ఏర్పాటు కు అనుమతులను మంజూరు చేయనుందని అధికారుల ద్వారా వచ్చిన సమాచారం.కాగా రాష్ట్రంలో ఇప్పటికే 8 వ్యవసాయ కళాశాలలు ఉన్నాయి.ఇక్కడ మఠంపల్లి మండలంలో ఏర్పాటు చేసే వ్యవసాయ కళాశాల పట్ల సూర్యాపేట జిల్లాలోని ప్రజలు హర్షం వ్యక్తంచేస్తున్నారు. అంతే కాకుండా హుజూర్నగర్ నియోజక వర్గం ఎమ్మెల్యే . రాష్ట్ర మంత్రి నల్లమంద ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వ్యవసాయ కళాశాల ఏర్పాటుకు కృషి చేశారు. పై ఇక్కడ వ్యవసాయ కళాశాల ఏర్పాటుకు సాగుతున్న ప్రయత్నాలుతో రైతులతో పాటు ప్రజలు హర్షం ప్రకటించారు, వ్యవసాయ రంగంలో హుజూర్నగర్ నియోజకవర్గం మొదటి నుంచి ఎంతో అభివృద్ధి చెందింది, ఇక్కడి రైతులు వ్యవసాయం వైపు దృష్టి సారిస్తున్నారు, ఈ ప్రాంతంలో వ్యవసాయ కళాశాల ఏర్పాటు చేయడం ద్వారా రైతులకు మరింత మెరుగైన సలహాలు అందించడానికి అవకాశాల తో పాటుగా విద్యార్థులు వ్యవసాయ విద్య ను అభ్యసించే అవకాశాలు మెండుగా ఉంటాయి. అలాగే కొందరికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి అన్న భావన వ్యవసాయ కళాశాల ఏర్పాటు కానున్న మఠంపల్లి మండలం లోని ప్రజలు పేర్కొంటున్నారు.

## అయ్యప్ప స్వామి ఇరుముడి పూజలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 22:**



బాగ్ లింగంపల్లి లో అయ్యప్ప స్వామి ఇరుముడి పూజ కార్యక్రమంలో ఆదివారం నాడు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సర్వేజనా సుఖినోభవంతు అందరూ బాగుండాలని గురు స్వామి పాదయాత్ర చేస్తున్నారని మంత్రి తెలిపారు,మినిస్టర్ క్వార్టర్స్ లో, మా ఊర్లో మా పొలంలో కూడా ఆవులు ఉన్నాయని పొన్నం అన్నారు, గోవులు అంటే అభిమానం.గో ప్రాధాన్యత గోవు యొక్క అవకాశ్యకత గోవులు ఎలా కాపాడుకోవాలని అందరి బాధ్యత అని మంత్రి ప్రభాకర్ అన్నారు,మాది వంశపారా పరంగా వస్తున్న వ్యవసాయ కుటుంబం.మా నాన్న వ్యవసాయ సాగు చేసేవారని ఆయన తెలిపారు, గోవుల పెంపకం, ప్లాస్టిక్ వాడకం నిషేధం పై తప్పకుండా చర్యలు తీసుకొంటామని మంత్రి చెప్పారు, ఇది అందరి సామజిక బాధ్యత ఎవరో ఒకరు చేస్తే అయ్యేది కాదు.అందరు పాటించాలని పొన్నం కోరారు,గతంలో పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నప్పుడు కూడా ఎక్కడైనా పాదయాత్ర జరుగుతుంటే వారికి సహకారాల అందించేది స్వామి శరణం అయ్యప్ప.స్వామి వారి ఆశీస్సులు ఉండాలనీ కోరుకుంటున్నా అంటూ మంత్రి ప్రభాకర్ తెలిపారు, ఈ కార్యక్రమంలో స్వాములు ఇతరులు పాల్గొన్నారు,

## రిలీఫ్ “ఫండ్”..
# పేదలకు అండ

## - వజ్రేష్ యాదవ్



**మేడిపల్లి, వెలుతురు:**

ముఖ్యమంత్రి సహాయనిధితో పేదలకు మెరుగైన వైద్యం అందుతుందని మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. ఆదివారం మేడ్చల్ నియోజకవర్గం పరిధిలోని వివిధ మండలాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కలను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రిలీఫ్ ఫండ్ తో పేదలకు కార్పొరేట్ వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. సీఎం రిలీఫ్ పేద మధ్యతరగతి వర్గాలకు ఓ వరమన్నారు... ఈ సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కు చెందిన బొల్లంపల్లి కిషోర్ కుమార్ కు 47,500, యాదగిరికి 60,000, తిమ్మాపూర్ దుబ్బాక కు చెందిన నాగమణికి 60,000, నాగారం మున్సిపాలిటీకి చెందిన నరహరికి 57,500, గుండా బాలేష్ కు 60,000, గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీకి చెందిన సహదేవ్ కు 60,000, పుణ్యవతికి 30,500, మూడు చింతలపల్లి మండల్ కు చెందిన జగదీశ్వర్ జగన్ కు 39,000, అన్నోజిగూడ పోచారం మున్సిపాలిటీ కి చెందిన ఏ. మల్లారెడ్డి కి 60,000, పోచారం మున్సిపాలిటీ కి చెందిన జోష్ణ కు 1,20,000, బోడుపల్ మున్సిపల్ కార్పొరేషన్ చెంగిచర్లకు చెందిన మేకల వెంకటేష్ కు 60,000, గాంధీ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ఈస్ట్ హనుమాన్ నగర్ కాలనీకి చెందిన గాంధీకి 50,000 చొప్పున అందించారు ఆయన.. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్, తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పొన్నం తరుణ్ గౌడ్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి, మేడ్చల్ మండల్ అధ్యక్షులు రమణ రెడ్డి, గుండ్ల పోచంపల్లి మున్సిపల్ అధ్యక్షులు సాయిపేట శ్రీనివాస్, పోచారం మున్సిపాలిటీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నాగారం మున్సిపాలిటీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు...



## పెళ్లి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**రామన్నపేట వెలుతురు న్యూస్ డిసెంబర్ 22**



రామన్నపేట మండల కేంద్రంలోని జేపీ ఫంక్షన్ హాల్ లో పట్టణ కేంద్రానికి చెందిన ఎండి బద్రుద్దీన్ కూతురు వివాహమునకు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. తదనంతరం రామన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన టిఆర్ఎస్ మండల నాయకులు ఎండి మోసబ్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందెల రాములు. మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్. ఎండి అమీర్ జిల్లా నాయకులు ఎస్.కె చాంద్ పట్టణ కార్యదర్శి జాడ సంతోష్. నాయకులు బొడ్డు అలయ్య, లవణం రాము, రామిని లక్ష్మణ్, ఎండి అజాజ్ బాసాని రాజు, కల్లూరి నరేష్, ఎండి అంజాద్, రమేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## తాటి పాముల గ్రామంలో భూపతి జయమ్మకు సీఎం సహాయ నిధి మంజూరు



**వెలుతురు, తిరుమలగిరి, డిసెంబర్ 22:**
తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామంలో సీఎం సహాయ నిధి నుండి ఆర్థిక సాయం అందజేసిన తాటిపాముల గౌడ సొసైటీ అధ్యక్షుడు కోలా యాదగిరి, కోలా రమేష్ గౌడ్ తాటిపాముల గ్రామ శాఖ అధ్యక్షుడు నాయిని కృష్ణ బీసు బయన్న పెద్ది రామకృష్ణ కోల శ్రీను తదితరులు పాల్గొన్నారు ,మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో తిరుమలగిరి మండల పరిధి తాటి పాముల గ్రామానికి చెందిన భూపతి జయమ్మ కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ 60వేల రూపాయలని సహకారంతో మంజూరు చేయించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయాన్ని అందించిన ముఖ్యమంత్రి , రాష్ట్ర మంత్రి వెంకట్ రెడ్డి లకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఇబ్రహీం పట్నం మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం

**- ఆర్డీఓ అనంత రెడ్డి**

**వెలుతురు, రంగారెడ్డి జిల్లా, డిసెంబర్ 22:**



రంగా రెడ్డి జిల్లా ఇబ్రహీం పట్నం రెవిన్యూ పరిధిలోని ప్రజావాణి కార్యక్రమంను ఇబ్రహీం పట్నం మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించనున్నట్లుగా ఇబ్రహీం పట్నం ఆర్డీఓ అనంత రెడ్డి వెల్లడించారు, ఇబ్రహీం పట్నం రెవిన్యూ డివిజన్ పరిధిలోని ప్రజా సమస్యలు,రెవిన్యూ సమస్యలు మరియు ఇతర సమస్యలను పరిష్కరించడానికి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆర్డీఓ తెలిపారు, కాగా జిల్లా కలెక్టరేట్ లో జరిగే ప్రజావాణి కార్యక్రమంను జిల్లా కలెక్టర్ ఆదేశాలకనుగుణంగా మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంను ఏర్పాటు చేసినట్లుగా ఆర్డీఓ అనంత రెడ్డి తెలిపారు.ఇబ్రహీం పట్నం రెవిన్యూ డివిజన్ పరిధిలోని ప్రజలు గమనించాలని ఆర్డీఓ సూచించారు,

## ఆంధ్రప్రదేశ్ లో ప్రముఖ బీసీ నాయకుడు సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహావిష్కరణపై టిడిపి రాజకీయం చేయడం తగదు ??

**- జాజుల లింగంగౌడ్**



**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 22:**
ఆంధ్రప్రదేశ్ లోని నూజివీడులో ప్రముఖ బీసీ నాయకులు సర్దార్ గౌత్ లచ్చున్న విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఆదే కులానికి చెందిన వైఎస్ఆర్ సీపీ నాయకుడు మాజీ మంత్రి జోగి రమేష్ పాల్గొన్నాడని మంత్రి కొల్లు పార్థ సారథి మరియు సాక్షాత్ అయన మనమరాలు టిడిపి ఎంఎల్ఏ పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేసి ఆమెతో క్షమాపణలు చెప్పించడం సిగ్గు చేటని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ఆగ్రహం వ్యక్తం చేశారు.మీరేమే పార్టీలకు, కులాలకు అతీతంగా వన భోజనాల దగ్గర, బారసాల దగ్గర, పెళ్ళిల్ల దగ్గర కలుసుకోని అందరూ ఒకటి కావచ్చు. కానీ బీసీలు అందులో ఒకే కులానికి చెందిన వ్యక్తికి సంభందించిన విగ్రహవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడాన్ని ఓర్వలేక పోవడం సిగ్గుచేటైన విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్ యాదవ్, పాలకూరి కిరణ్,చందు, అనంతుల సాయి పాల్గొన్నారు.

## బూచినెల్లి మైనార్టీ బాలికల గురుకులంలో విషాదం...

- **రెయిలింగ్ నుండి జారీ పడి విద్యార్థిని మృతి...**

**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 22:**



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం బూచినెల్లి మైనార్టీ బాలికల గురుకులంలో రాత్రి బాలిక మృతి చెందింది. పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న షాదిహా మెహరీన్ (14) రెండవ అంతస్తు మెట్ల రైలింగ్ నుంచి ప్రమాదవశాత్తు జారిపడి తీవ్రంగా గాయపడింది. గుర్తించిన గురుకులం సిబ్బంది హుటాహుటిన జహీరాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా మారడంతో గాంధీ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ అర్ధరాత్రి మృతి చెందింది. మృతి చెందిన విద్యార్థి స్వస్థలం జహీరాబాద్ పట్టణంలోని జమాల్ కాలనీ. రాత్రి భోజనం ముగించుకొని నమాజు చేసినా అనంతరం స్టడీ అవర్ పూర్తిచేసుకుని పైకి గురుకులంలోని రెండవ అంతస్తుకు వెళ్లి వస్తుండంగా ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఘటనపై కేసు నమోదు చేసుకున్న చిరాగ్ పల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## అనాథల సంరక్షణ కోసం పార్లమెంట్‌లో

# ప్రత్యేక చట్టం తేవాలి

- **జనవరి 23న ఢిల్లీ జంతర్ మంతర్ లో ఒక మహ ధర్నా కార్యక్రమం**
- **దేశంలో ఏ అనాథ పిల్లలను కదిలించినా కన్నీటి బాధలే కనిపిస్తున్నాయి**
- **అనాథలను కాపాడాల్సిన బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలి**
- **'సేవ్ ది ఆర్ఫన్' అనే నినాదాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి చేరుస్తాం**
- **హైకోర్ట్ న్యాయవాది, సీనియర్ జర్నలిస్ట్ సగరపు ప్రసాద్ వెల్లడి**

**హైదరాబాద్, వెలుతురు డిసెంబర్ 22 :**
దేశంలో అనాథ పిల్లల సంరక్షణ కోసం పార్లమెంట్ లో ఒక ప్రత్యేక చట్టం చేయాలనే డిమాండ్ తో దేశ వ్యాప్తంగా అనాథ పిల్లల సంరక్షణ కోసం నడుం బిగించి ఉద్యమం చేపడుతున్నట్లు హైకోర్ట్ న్యాయవాది సగరపు ప్రసాద్ పేర్కొన్నారు. ఇందులో భాగంగానే 23 జనవరి 2025న ఢిల్లీ జంతర్ మంతర్ లో ఒక మహ ధర్నా కార్యక్రమం చేపడుతున్నట్లు సగరపు ప్రసాద్ వెల్లడించారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి అనాథ పిల్లల కోసం ఒక చట్టం తీసుకొచ్చి పార్లమెంట్లో అమెండ్మెంట్ చేయాలనే డిమాండ్ తో ఈ ధర్నా ద్వారా ప్రధాని మోడీకి విజ్ఞప్తి చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సగరపు ప్రసాద్ మాట్లాడుతూ అనాథ పిల్లలు అంటే తల్లిదండ్రి లేని పిల్లల్ని ప్రభుత్వం సంరక్షణ చూసుకోవాలని, వారిని కేంద్ర ప్రభుత్వాలు రాష్ట్రాలకు అప్పగించాలన్నారు. ప్రతి రాష్ట్రంలో అనాథల కోసం ఒక చట్టం చేయాలన్నారు. అసెంబ్లీలో పార్లమెంట్లో చట్టం చేసి వాళ్ళ హక్కులను కాపాడుకోవాలన్నారు. ఇది మన బాధ్యత అని, తల్లిదండ్రులు లేని పిల్లలకు తల్లి తండ్రి అయ్యి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలే ఉండాలన్నారు. దేశ వ్యాప్తంగా అనాథలుగా లక్షల మంది రోడ్ల మీద తిరుగుతున్నారన్నారు. చదువు, సంధ్య లేక తినడానికి తిండి లేక, ఉండటానికి ఇల్లులేక కనీస వసతులు లేక పట్టించుకున్న నాథుడు లేక వారు సమస్యలతో బాధ పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని అనాథ శరణాల్లో చేరితే కొంత మంచి కొంత చెడు జరుగుతున్నదని, కనీసం ఎడ్యుకేషన్ లేదన్నారు. 'సేవ్ ది ఆర్ఫన్' అనే నినాదం ప్రధానమంత్రికి చేరుస్తామన్నారు. అనాథలను కాపాడాల్సిన బాధ్యతా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. రాజకీయాల కోసం తాను మాట్లాడటం లేదని, అనాథ పిల్లల్ని ఆదుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం ,కేంద్ర ప్రభుత్వము ప్రధాన మంత్రి నరేంద్రమోడీకి ఉందన్నారు. గత



బిఆర్ఎస్ ప్రభుత్వం, కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావులు అనాథలకు తల్లీ తండ్రి ఉంటామని, అనాథల సమస్యలపై 2015లో క్యాబినెట్లో పెట్టిన 40 డిమాండ్లను నెరవేర్చకుండా మోసం చేశారని అన్నారు. అనాథలు 3 శాఖలు(శిశు, బిసి, ఎస్సీ) సంక్షేమశాఖ పరిధిలో ఉన్నందున అనాథలకు ఎక్కడ కూడా న్యాయం జరగడం లేదన్నారు. ప్రత్యేక అనాథల సంక్షేమ శాఖతో పాటు అనాథల కోసం ప్రత్యేకంగా ఒక కమీషన్ ఏర్పాటు చేయించాలన్నారు. రాజకీయంగా, ఉద్యోగంలో అన్ని రంగాలలో 5 శాతం కల్పించాలన్నారు. రాష్ట్రంలోని నిర్లక్ష్యానికి గురైన అనాథలకు కేజీ టు పీజీ, పీహెచ్డీ కోర్సులతో ప్రత్యేక యూనివర్సిటీని ఏర్పాటు చేయాలన్నారు. అలాగే యూనివర్సిటీలో ఎల్ఎల్బీ, ఎల్ఎల్ఎం, ఎంబీబీఎస్ తదితర కోర్సులను శాశ్వత పరిష్కారం కోసం రాష్ట్రంలోని 100 ఎకరాల భూమిని కేటాయించాలని సిఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. టీఎస్ పిఎస్సీ, యూపిపిఎస్సీ నిర్వహించే పోటీ పరీక్షలకు ఉచిత గ్రూప్స్, సివిల్స్ కోచింగ్ ఇప్పించాలన్నారు. సీఎంఆర్ఎఫ్ ప్రత్యేక నిధుల నుండి విశ్వ విద్యాలయం వద్దనే అనాథల కోసం ప్రత్యేక హాస్పిటల్ ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడుకి ఉందన్నారు. ఇండియా వ్యాప్తంగా ప్రతి ముఖ్యమంత్రికి ఆయా రాష్ట్రంలో పిల్లల్ని అనాథ పిల్లల్ని దత్తత తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వారిని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాల్సి ఉందన్నారు. చాలా మందికి మనం సాయం చేస్తుంటాం కనపడని దేవుళ్ళ కోసం గుడులు, దేవుళ్లకు తిరుగుతుంటారు. మన కళ్ళ ముందు కనిపించే వీరిని మాత్రం పట్టించుకోరు, సమాజం ఎటుపోతుందో అర్థం కావడం లేదు, ఎటు చూసినా కన్నీటి బాధలే, ఏ అనాథ విద్యార్థిని చూసిన కన్నీటి బాధలే, చదువుకుందామంటే చదువులేదు, పెళ్లయ్యే వయసు వస్తే పెళ్లి చేసుకునే పరిస్థితి లేదు, రోజు రోజుకు నిరంతరం అనాథలై రోడ్లపై అడుక్కుతినే దీన పరిస్థితి ఎదురయింది. అనాథల కోసం కేంద్రంలోని చట్టం తీసుకొచ్చి వారి సంరక్షణ కోసం ఒక బాధ్యతగా పార్లమెంట్లో బిల్లు పెట్టి అనాథలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## కాంట్రాక్టర్ల బిల్లులు కాదు,ముందు ఫీజుల బకాయిలు ఇవ్వండి

- **బీసీ విద్యార్థుల ఫీజులు ఇవ్వకపోతే సచివాలయాన్ని దిగ్భందిస్తాం**
- **ఫీజుల విషయంలో టిఆర్ఎస్ చేసిన అన్యాయం కాంగ్రెస్ చేయొద్దు**
- **ఫీజుల బకాయిల విడుదల కోసం జనవరి 8న బీసీల సమర శంఖారావం**
- **బీసీ విద్యార్థి సంఘం పోస్టర్ ఆవిష్కరణలో జాజుల లింగంగౌడ్ వెల్లడి**




**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 22:**
గత నాలుగు సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఫీజుల రియంబర్స్మెంట్ బకాయిల నిధులు విడుదల వెంటనే విడుదల చేయాలని బడా కాంట్రాక్టర్ల బిల్లులు ఆపి ముందుగా పేద విద్యార్థుల ఫీజుల బకాయిలు విడుదల చేయాలని లేదంటే వేలాదిమంది విద్యార్థులతో కదిలి వచ్చి రాష్ట్ర సచివాలయాన్ని దిగ్భందిస్తామని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ హెచ్చరించారు.జనవరి 8న జరిగే బీసీల సమర శంఖారావం గోడ పత్రికలను ను బీసీ విద్యార్థి సంఘాల నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతూ రాష్ట్రంలో ఇంటర్ డిగ్రీ కేజీ ఇంజనీరింగ్ ఇతర వృత్తివిద్య కోర్సులు చదువుతున్న 12 లక్షల మంది విద్యార్థులకు గత నాలుగు సంవత్సరాలుగా ఫీజుల రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లు విడుదల చేయకపోవడంతో ప్రతి సంవత్సరం జరిగే వార్షిక పరీక్షలు రాయలేకపోతున్నారని అలాగే కోర్సు పూర్తి అయిన ఒరిజినల్ ఒరిజినల్ సర్టిఫికెట్లు పొందలేకపోతున్నారని ఆయన అన్నారు ఒకవైపు ప్రభుత్వం ఫీజుల బకాయిలు విడుదల చేయకుండా ఇంకొక వైపు ప్రవేట్ కళాశాల యజమాన్యాలు ఫీజు కట్టాలని విద్యార్థులు వేధిస్తున్నాడంతో విద్యార్థుల పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుకల తయారైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం మూడు సంవత్సరాలుగా ఫీజులు ఇవ్వకుండా విద్యార్థులను హరిగోస పెట్టిందని కాంగ్రెస్ ప్రభుత్వం అలా కాకుండా విద్యార్థులందరికీ న్యాయం చేయాలి.బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గొడుగు మహేష్ యాదవ్ గారి ఆధ్వర్యంలో జరిగిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పాలకూర కిరణ్ , సూర్య తేజ, సాయి ముదిరాజ్, చింతకింది స్వామి, అర్జున్ ,సాయి గౌడ్, భరత్, నగేష్, మధు, తదితరులు పాల్గొన్నారు.

## సనాతన ధర్మం,భారతీయ సంస్కృతి,సంప్రదాయాల పరిరక్షణకు ఆస్ట్రేలియా లో విశేష కృషి చేస్తున్న డా. శిరీష జయంత్ చేస్తున్న అభినందనీయురాలు

- **రామకృష్ణ చంద్రమౌళి ప్రముఖ కవి, విశ్లేషకులు.**

**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 22:**
ఇండియన్ స్కూల్ ఆఫ్ వేదిక్ స్టడీస్ (. ఆస్ట్రేలియా )వారు ప్రథమ వార్షికోత్సవం సందర్భంగాగీతా ఫౌండేషన్ , హైదరాబాద్ వారి సహకారంతో నల్లకుంట లోని శృంగేరీ శంకర మఠం లో తేదీ 22-12-2024 , ఆదివారం ఉదయం నిర్వహించిన సనాతన ధర్మం ,భారతీయ. సంస్కృతి సంప్రదాయం - పరిరక్షణ అంశం పై జరిగిన వైదిక సభకి ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ కవి రామకృష్ణ చంద్రమౌళి మాట్లాడుతూ విదేశాలలో ఉన్న భారతీయ బాలబాలికలకు వేదాలు,పురాణాలు , సంస్కృతి సంప్రదాయాలపై అంతర్జాల వేదికగా డా. శిరీష జయంత్ తరగతులు నిర్వహిస్తూ ఎంతో కృషి చేయడం అభినందనీయం కొనియాడారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న శ్రీమతి శివలంక భవాని , పూర్వ ప్రిన్సిపాల్, మాడపాటి హనుమంతరావు పాఠ శాల విద్యార్థులకి బహుమతి ప్రదానం చేసి ఆశీర్వదించారు . కార్యక్రమ ప్రారంభంలో విద్యార్థులు తాము నేర్చుకున్న స్లోకాలు , పద్యాలు, కీర్తనలు చక్కగా ఆలపించి సభికుల ప్రశంసలు పొందారు. అతి స్వల్ప కాలంలోనే భగవత్ గీత శ్లోకాలను నేర్చుకుని చక్కగా పఠించిన ఎస్.సాన్విక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమంలో గీతా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పి.బడే సాబ్, గిరిజా రాణి, సంగీత, వెంకట్, జయంత్,విమల తదితర ప్రముఖులు పాల్గొన్నారు.



## గౌరక్ష పాద యాత్ర బాల కృష్ణ గురు స్వామి కి ఘన స్వాగతం

**వెలుతురు, హిమాయత్ నగర్, డిసెంబర్ 22:**
కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు గౌరక్ష పాదయాత్ర నిర్వహించిన బాలకృష్ణ గురుస్వామి ఈరోజు 2,850 కిలోమీటర్లు పూర్తిచేసుకునే బషీర్బాగ్ లోని అమ్మవారి గుడి కి విచ్చేసిన సందర్భంగా వారికి కాంగ్రెస్ నాయకులు జి రామన్ గౌడ్ ,బాలకృష్ణ గౌడ్ ఘన స్వాగతం పలుకుతూ



హైదరాబాద్ ఇంచార్జ్ మినిస్టర్ ప్రభాకర్ గౌడ్ పాల్గొన్నారు,ఆహ్వానిస్తే వారు అక్కడికి చేరుకొని స్వామి గారికి ఘన స్వాగతం పలికే సత్కరించడం జరిగింది ,ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మా కుటుంబంలో కూడా గౌరక్ష గురించి మాత గురించి ప్రత్యేక స్థానం ఉందని తెలియజేశారు వారు ఇప్పటికీ వారి ఆఫీసులో మరియు ఇంట్లో గోమాతను ఉన్నారని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుడి అధ్యక్షులు రామరాజు జిగ్నేష్ దోషి ,సాయినాథ్ ,తదితరులు పాల్గొన్నారు

# సంపాదకీయం..

## అడవుల రక్షణ బాధ్యత ఆదివాసీలదేనా?

దేశ వనరులను కాపాడాల్సిన బాధ్యత కేవలం ఆదివాసులదే కాదు, మిగతా వారిపై కూడా ఉంది. సహజ వనరులను కాపాడే క్రమంలో ఆదివాసీల జీవితాలు బలవుతున్నాయి. బీర్సాముండా, గుండాదర్, కుమ్రం భీం పోరాట ఫలితంగా రాజ్యాంగంలో ఆదివాసీలకు ప్రత్యేక రక్షణ కల్పిస్తూ 1/70, 1996 పేసా, 2006 అటవీ హక్కుల చట్టాలు రూపుదిద్దుకున్నాయి. ఆదివాసీల అభ్యున్నతే వీటి లక్ష్యం. కానీ, పాలకులు ఆ చట్టాలను అమలు చేయడం లేదు. కొద్ది నెలలుగా మధ్య భారతదేశంలో, ముఖ్యంగా ఛత్తీస్‌గఢ్‌లో ఆదివాసీల మీద పెద్దఎత్తున అణచివేత కొనసాగుతున్నది. ఆదివాసీ గూడెంల సమీపంలో వందలాది పోలీసు క్యాంపులను ఏర్పాటు చేసి వారిని ఆందోళనకు గురిచేస్తున్నారు. మూలవాసీ బచావో మంచ్ నాయకుడు రఘు మాటల్లో ఈ దేశ వనరులను కాపాడేందుకు ఆదివాసులు చేస్తున్న పోరాటాన్ని మిగతా సమాజం పట్టించుకోవడం లేదు. ఇది ఆదివాసీలకు సంబంధించిన సమస్యగా అందరూ చూస్తున్నారు. 1980 నుంచి మావోయిస్టులు ఆదివాసీ సమాజంలోకి, దండకారణ్యంలోకి ప్రవేశించి అక్కడ జరిగే అమానుషం, ఫారెస్టు వాళ్ల దోపిడీలను అరికట్టడం కోసం కృషి చేశారు. కానీ, 1993లో ప్రత్యేక చట్టం వచ్చాక దండకారణ్యంలోని కోట్లాది విలువైన వనరులపై కార్పొరేట్లు, సామ్రాజ్యవాదులు, పెట్టుబడిదారుల కన్నుపడింది. వనరుల దోపిడీకి ఆదివాసుల భూములను ఆక్రమించేందుకు నాటి నుంచి నేటి వరకు వారు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఆదివాసీలకు మావోయిస్టులు మద్దతుగా ఉన్నందుకే 2005లో సల్వాజుడుం మారణ హోమాన్ని సృష్టించారు. ఐదేండ్లలో మూడు వేల గ్రామాలను దగ్ధం చేశారు. 450 మందిని అతి కిరాతకంగా హత్య చేశారు. ఆ క్రమంలోనే ఎర్రబోరు, డోర్నపాలు, కుంట ప్రాంతాల్లో సల్వాజుడుం బేస్ క్యాంప్‌లుగా మార్చి ఒక్కొక్క క్యాంపులో 50 వేలకు పైగా ఆదివాసీలను నిర్బంధించిన స్థితిని మనందరం చూశాం. చివరికి ప్రొఫెసర్ నందిని సుందర్ పోరాటం, జస్టిస్ సుదర్శన్ తీర్పు కారణంగా సల్వాజుడుం రద్దయిందేమో కానీ, దాని మరొక రూపం డీఆర్‌జీ నేటికీ వేటాడుతూనే ఉన్నది. ఆదివాసీల నిర్బంధంపై మాట్లాడినందుకు సునీత పొట్టం అనే ఆదివాసీ, మూలవాసీ బచావో మంచ్ నాయకురాలిని బలవంతంగా అరెస్టు చేశారు. అదేవిధంగా 2021 నుంచి సిలింగేర్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన సాయుధ బలగాల క్యాంపులకు వ్యతిరేకంగా మూలవాసీ బచావో మంచ్ ఆధ్వర్యంలో ఆందోళనలు కొనసాగుతున్నాయి. మరోవైపు ఆదివాసులందరూ మావోయిస్టులేననే దుర్మార్గమైన ప్రచారాన్ని ప్రభుత్వం చేస్తున్నది. ఈ మధ్య జరిగిన ఎన్‌కౌంటర్లు, ఆదివాసీల నిర్బంధంపై మాట్లాడుతున్న హక్కుల నేతలను సైతం పోలీసులు బెదిరిస్తున్నారు. ఆదివాసీల సమస్యల గురించి ఎవరూ మాట్లాడొద్దా? ఇదే విధంగా సోనిసూరీ అనే ఆదివాసీ హక్కుల కార్యకర్తను నిర్బంధించారు. చనిపోయిన భర్తను చూసేందుకు కూడా ఆమెకు అనుమతి ఇవ్వలేదు. తమ హక్కుల కోసం పోరాడుతున్న యువతను అణచివేస్తున్నారు. దీన్ని అందరూ ఖండించాల్సిన అవసరం ఉన్నది. ఇప్పటికే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలతో కగార్ మారణకాండ కొనసాగుతూనే ఉంది. ఆదివాసీల హక్కులను కాపాడాల్సిన ప్రభుత్వాలు కార్పొరేట్ల దోపిడీకి సహకరిస్తున్నాయి. ప్రభుత్వాలే దళారీగా మారి పెట్టుబడిదారులకు సహజ వనరులను అప్పగించడం దారుణం. 2009లో మావోయిస్టు పార్టీ దేశానికి ప్రమాదకరమని అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్ ప్రకటించారు. చెప్పినట్టే ఏకపక్ష దాడులకు దిగారు. సరిహద్దుల్లో ఉండాల్సిన సాయుధ బలగాలు మధ్యభారతంలోకి ప్రవేశించాయి. అదే ఇప్పుడు ఆపరేషన్ కగార్‌గా మారింది. ఇప్పుడు దంతెవాడ, బస్తర్ ప్రాంతాలతో పాటు బీజాపూర్ జిల్లా కూడా ఇనుప ఖనిజపు పుట్టినిల్లుగా మారింది. ఛత్తీస్‌గఢ్‌లోని ఇనుప ఖనిజ నిల్వలను వెలికితీసేందుకు ఒక స్టీల్ కంపెనీతో రాష్ట్ర ప్రభుత్వం 2005లో ఒప్పందం కుదుర్చుకున్నది. దానికి తోడు నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్‌ఎండీసీ) ఈ ప్రాంతంలో ఇనుప ఖనిజ నిల్వలను వెలికితీసేందుకు పనిచేస్తున్నది. కంపెనీలతో జరిగిన ఒప్పందాల వల్లనే ప్రభుత్వాలపై ఒత్తిడి పెరుగుతున్నది. తద్వారా ప్రజలను చంపైనా సరే వనరులను అప్పగించాలనే స్థితికి ప్రభుత్వాలు చేరిపోయాయి. ఈ దోపిడీకి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు కొనసాగిస్తున్నందున వాటిని అణచివేసేందుకు అనేక రకాల ఆపరేషన్లు జరుగుతున్నాయి. అందులో భాగంగానే ఆదివాసీ ఉద్యమాలపై ఉక్కుపాదం మోపుతూ 2009లో ఆపరేషన్ గ్రీన్ హంట్, 2017లో ఆపరేషన్ సమాధాన్, నేడు ఆపరేషన్ కగార్ పేరిట ఆదివాసీల హత్యాకాండ కొనసాగుతున్నది. వేలాది మంది ఆదివాసీలు ఎన్‌కౌంటర్ అయ్యారు. ఈ ఏడాది జనవరి 1న బీజాపూర్ జిల్లా ముగ్ధం గ్రామానికి చెందిన 6 నెలల సోడి మంగ్లీతో మొదలైన హత్యాకాండ 275కు చేరింది. తెలంగాణలోనూ సెప్టెంబర్ 5న రఘునాథపాలెంలో ఏడుగురిని హతమార్చారు. డిసెంబర్ 1న ఆరుగురికి విషం పెట్టి మరీ కాల్చిచంపారు. కనీసం ఆ మరణాలపై సత్యశోధన చేయడానికి కూడా ప్రభుత్వాలు అనుమతులు ఇవ్వడం లేదు. ప్రస్తుతం ఛత్తీస్‌గఢ్ నిషేధిత ప్రాంతంగా మారిపోయింది. హక్కుల సంఘాలకు అనుమతి ఇవ్వడం లేదు. ఎమర్జెన్సీ కాలంలోనూ ఇంతటి దారుణమైన పరిస్థితి లేదు. అందుకే ప్రజలు స్పందించాలని కురుసం శంకర్, రఘు లాంటి మేధావులు కోరుతున్నారు. ప్రజా ఉద్యమాలపై ప్రభుత్వ అణచివేతలు ఎన్నడికీ విజయవంతం కావు. తెలంగాణ ఉద్యమమే అందుకు నిదర్శనం. మావోయిస్టుల సాకుతో ఆదివాసీలను నిర్బంధిస్తే ఉద్యమాలు ఆగవు. ప్రజాస్వామిక పోరాటాలను నిషేధించిన ప్రభుత్వాలు ఎక్కువ కాలం మనుగడ సాగించవు. పాలించే నైతిక హక్కును పాలకులు కోల్పోతారు. ఈ నేపథ్యంలో ప్రజా ఉద్యమాల పట్ల ప్రభుత్వాలు ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించాలి. మూలవాసీ బచావో మంచ్‌పై నిషేధం ఎత్తివేయాలి. మరీ ముఖ్యంగా ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలని పౌరహక్కుల సంఘం డిమాండ్ చేస్తున్నది. ఆదివాసీలపై చేస్తున్న హత్యాకాండ పట్ల ప్రజల నుంచి మద్దతు దక్కని పక్షంలోనే ప్రభుత్వాలు అత్యంత దారుణంగా నరమేధాన్ని సృష్టిస్తాయి. ఈ విధానాన్ని మనమంతా ఖండించాలి. దేశ మూలవాసులైన ఆదివాసుల జీవించే హక్కును కాపాడుదాం. ఆపరేషన్ కగార్, ఆదివాసీ హననానికి వ్యతిరేకంగా గొంతెత్తుదాం.

## 'నాగన్న పదాలు' పుస్తకావిష్కరణ



**వెలుతురు, సిటీ కల్చరల్ :** ప్రముఖ కవి, రచయిత నమిలికొండ నాగేశ్వర్ రావు రచించిన "నాగన్న పదాలు " కవితా సంపుటి పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం హైద రాబాద్ విద్యానగర్ లోని బీసీ భవన్ లో నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర కవుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుతారపు వెంకటనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య పుస్తక ఆవిష్కరించి ప్రసంగించారు. నాగేశ్వరరావు రచించిన నాగన్న పదాలు సామాజికంగా ఎన్నో విషయాలను ఆవిష్కరించారని ఇవి సమాజ హితం కోసం ఎన్నో విధాలుగా ఉపయోగ పడతాయని పేర్కొన్నారు. భారతీయ, తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సంప్రదాయాలకు సంబంధించిన అనేక విషయాలు ఎంతో మందికి స్ఫూర్తి దాయకంగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కవుల సంఘ కోశాధికారి దొంతరబోయిన దైవదీనం సంఘ కార్యవర్గ సభ్యులు మిద్దె సురేష్, సంపంగి నర్సింహ్మా? బీసీ సం ఘం నాయకులు నిరంజన్, బాలయ్య, బెక్కంటి గణేష్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



## సీపీఐ శత జయంతి ఉత్సవాలను జయ ప్రదం చేయాలి - శ్రీనివాస్

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 22:** డిసెంబర్ 30న నల్లగొండలో జరుగు సిపిఐ శతజయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరుతూ అభ్యుదయ రచయితల సంఘం తెలంగాణ ప్రజానాట్యమండలి సంయుక్తంగా ఆదివారం నాడు నిర్వహించిన రచయితల వర్క్ షాప్ ను ఉద్దేశించి మాట్లాడుతున్న తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కురిమిద్ద శ్రీనివాస్ ,ఈ వర్క్ షాప్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే చాడా వెంకటరెడ్డి ,కలవరి శంకర్ ,ఈటి నరసింహ ,ఏపూరి సోమన్న ,గిద్దె రామ నరసయ్య ,మచ్చ దేవేందర్ తదితరులు హాజరైనారు, నల్గొండ లో జరిగే సీపీఐ శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు,

# అల్లు అర్జున్ ఇంటిపై దాడి హేయమైన చర్య

### బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తొనుపునూరి శ్రీకాంత్ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 22:** ఆదివారం రోజున అల్లు అర్జున్ ఇంటి పై కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన విద్యార్థి నాయకులు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నారు.సంధ్య థియేటర్ ఘటనపై ఇప్పటికే స్పందించిన అల్లు అర్జున్ జరిగిన సంఘటన పట్ల క్షమాపణలు కోరుతూ వారి కుటుంబానికి అండగా ఉంటానని చెప్పడం జరిగింది. అయిన కూడా సీఎం రేవంత్ రెడ్డి సినిమాకి సంబంధించిన ఫంక్షన్ లో తన పేరును ఉచ్చరించలేదని దురుద్దేశ్యంతో వ్యక్తిగత కక్షలకు పోయి అల్లు అర్జున్ పై కాంగ్రెస్ నాయకులను పురిగొల్పుతూ ఇలాంటి దాడులు చేయించడం సిగ్గుమాలిన పని అని బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తొన్పునూరి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. ఈ రాష్ట్రంలో శాంతి భద్రతలకు అఘాతం కలిగిస్తూ స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రే వారిని దాడి చేసేలా ప్రేరేపించడం ,ఆయన మానసిక పరిస్థితి ఏంటో అర్థం కావడం లేదని అన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యి సంవత్సర కాలంలో ఈ రాష్ట్రంలో గురుకుల పాఠశాలలో సుమారు 50 మంది విద్యార్థులు చనిపోయిన ,ఏనాడు మాట్లాడని ఈ సీఎం, మంత్రులు, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు అనుకోకుండా జరిగిన సంఘటన పట్ల ఇలా చెయ్యడం విడ్డురంగా ఉందని అన్నారు. రాష్ట్రంలో ఎన్నికల 6గ్యారంటీల హామీలను అమలు చేసే పరిస్థితులు లేవు కనుకే ప్రజలను మరో సారి మోసం చేస్తూ వారి దృష్టి మరల్చడానికే ఈ డ్రామాలు చేస్తున్నారని విమర్శించారు. కానీ తెలంగాణ ప్రజలు చైతన్య వంతులని మోసపూరిత హామీలను అన్ని గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

# కందాడలో వైభవంగా హనుమాన్ జయంతి

- ప్రత్యేక పూజలు పాల్గొన్న రాష్ట్ర అధికార ప్రతినిధి వీరేందర్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం



**చేవెళ్ల వెలుతురు డిసెంబర్ 22**

చేవెళ్ల మండలం కందవాడ గ్రామంలో వీర హనుమాన్ జయంత్రీ కార్యక్రమాన్ని గ్రామస్తులు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి వీరేందర్ గౌడ్, పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి పల్లకి సేవ గ్రామంలో పురవీధులలో శోభయాత్ర నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ...ఆరాధన సేవకు నిలువెత్తు సాక్ష్యం హనుమంతుడు అని కొనియాడారు.హనుమంతుడి ధైర్యం, వీరత్వం, మానవత్వం, బలం, జ్ఞానం, భక్తి వంటి లక్షణాలు నేటి యువతరానికి ఆదర్శనీయం అన్నరు. యువత హనుమంతుడి లక్ష్యంతో ధర్మాన్ని కాపాడాలని వారు అన్నారు. స్వామి వారి కృప ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలన్నారు. కృష్ణ గౌడ్ మాట్లాడుతూ.. కందవాడ గ్రామంలో ఎన్నో సంవత్సరాలుగా గ్రామ ప్రజలు మార్గ శిల మాసం చివరలో హనుమంతుని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి గ్రామంలో ఊరేగింపు చేసి రాత్రి భక్తులు భజన కీర్తనలతో స్వామివారిని ప్రార్థిస్తారని తదుపరి రోజు కూడా ప్రత్యేక పూజలు నిర్వహించి శోభ యాత్రను ఘనంగా నిర్వహిస్తారని ఇది గ్రామంలో ఎప్పటినుంచో వస్తున్న సంప్రదాయం అని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి వివిధ గ్రామాల ప్రజలు పాల్గొని స్వామివారిని దర్శించు కుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారన్నారు. అనంతరం ఆలయం వద్ద అన్నప్రసాద కార్యక్రమాన్ని గుర్రాల మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ ప్రభాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వెంకట్ రెడ్డి, కందవాడ బిజెపి మండల ఉపాధ్యక్షుడు గౌండ్ల కృష్ణ గౌడ్, శేరి రంగా రెడ్డి, మల్గరి భుజంగారెడ్డి, శేరీ బాల్ రెడీ, గుర్రాల శ్రీపాల్ రెడ్డీ, కేశపల్లి మహేందర్ రెడ్డి, గుర్రాల మహేశ్వర్ రెడ్డి, రవీందర్ గౌడ్, శేఖర్, గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.



## అమ్మవారిని దర్శించుకున్నమంత్రి సీతక్క

- తెలంగాణ రాష్ట్ర మంత్రిసీతక్క విజయవాడ కనక దుర్గ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు,
- ఈ సందర్భంగా మంత్రి సీతక్క కు ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు.

( రాపర్తి భాస్కర్ గౌడ్)


**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 22:** విజయవాడ కనకదుర్గ అమ్మవారి ఆలయానికి రాష్ట్ర మంత్రి సీతక్క దుర్గగుడిలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారుఅమ్మవారి దర్శనార్థం ఆలయమునకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క కు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన ఆలయ అధికారులు అధికారులు, వేద పండితులు. అమ్మవారినీ దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం సీతక్కను వేద పండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ అధికారులు అమ్మవారి శేషవస్త్రము, ప్రసాదం చిత్రపటం అందజేశారు. అమ్మవారిని దర్శించుకున్న వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు న్యాయవాది గంగ శెట్టి అయ్యప్ప తదితరులు ఉన్నారు.



# విహారిక కాలనీ సర్వసభ్య సమావేశం

- ముఖ్య అతిథిగా కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి
- కాలనీలో సొంత నిధులతో సి సి కెమెరా లు, సైన్ బోర్డులు ఏర్పాటు

**మేడిపల్లి వెలుతురు:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్లోని విహారిక కాలనీ సి సెక్టార్ కాలనీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమం లో స్థానిక 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి పాల్గొని కాలనీలో జరిగిన అభివృద్ధి పనులగూర్చి చర్చించారు.అందులో భాగంగా మిగిలిన రోడ్ పనులను త్వరలో పూర్తి చేపిస్తామని హామీ ఇచ్చారు, అనంతరం కాలనీ లో సి సి కెమెరా లు, సైన్ బోర్డ్స్ ను ఏర్పాటు చేపిస్తానాని కాలనీ అసోసియేషన్ కు హామీ ఇవ్వడం జరిగింది. కాలనీ అభివృద్ధి సహకరించిన కార్పొరేటర్ హరిశంకర్రెడ్డి కి కాలనీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షుడు రవీందర్ రెడ్డి,కార్యదర్శి విజయ్ కుమార్,కార్యవర్గ సభ్యులు, అడ్వైజర్లు,కాలనీ పెద్దలు పాల్గొన్నారు..



## స్వామి శరణం! అయ్యప్ప శరణం!!

- అయ్యప్ప స్వాముల ఇరుముడి పూజ, శ్రీ అయ్యప్ప స్వామి పూజ కార్యక్రమాలలో పాల్గొన్న చిలుక మధుసూదన్ రెడ్డి కుటుంబసభ్యులు

**రంగారెడ్డి జిల్లా వెలుతురు డిసెంబర్ 22:** అనాజ్ పూర్ గ్రామంలో ఆదివారం రోజున ఘనంగా అయ్యప్ప స్వాముల ఇరుముడి పూజ...శ్రీ అయ్యప్ప స్వామి పూజ కార్యక్రమాలలో పాల్గొని గణపతి.. సుబ్రహ్మ ణ్యస్వామి.. శ్రీ అయ్యప్ప పూజ.అభిషేకం.. పడిపూజ కార్య క్రమాలు నిర్వహించి స్వాముల ఆశీర్వాదములు పొందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి కుటుంబసభ్యులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్న గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి అమిత్ షా తక్షణమే రాజీనామా చేయాలి

## - మంత్రి వెంకట్ రెడ్డి



( రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 22:** పార్లమెంట్ లో డా. బాబాసాహెబ్ అంబేద్కర్ పట్ల కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అమర్యాదగా, అగౌరవంగ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా రాష్ట్ర రోడ్లు %ఌ% భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య , భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి లతో కలిసి యాదగిరిగుట్టలో ప్రెస్ మీట్ నిర్వహించారు, పార్లమెంట్ లో అంబేద్కర్ ను కించపరుస్తూ అమిత్ షా చేసిన వ్యాఖ్యలు ఇక్కడి భువనగిరి నియోజకవర్గం ప్రజలకు కూడా తెలియాలని ఆదివారం నాడు ప్రెస్ మీట్ నిర్వహించిన మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యసభలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు, అలాగే కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయాలి. అంబేద్కర్ పేరు పలికే బదులు ఏదైనా ఒక దేవుని పేరు పలకండి పుణ్యం వస్తుంది అని ఒక బాధ్యతగల హోంశాఖ మంత్రి చెప్పడం దారుణమని మంత్రి వెంకట్ రెడ్డి మండిపడ్డారు ,ఈ కార్య క్రమంలో ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య యాదవ్, మాజీ మంత్రి నర్సింహులు లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు .కార్యకర్తలు పాల్గొన్నారు,



- 'సంధ్య' థియేటర్ తొక్కిసలాటలో తీవ్ర గాయాలపాలై కిమ్స్ లో చికిత్స పొందుతున్న చిన్నారి శ్రీ తేజ్ ను పరామర్శించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్
- శ్రీ తేజ్ ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్న బండి సంజయ్
- శ్రీ తేజ్ తండ్రి, కుటుంబ సభ్యులతో మాట్లాడిన బండి సంజయ్
- సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన పూర్వాపరాలను అడిగి తెలుసుకున్న కేంద్ర మంత్రి
- అనంతరం బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జె.సంగప్ప, స్థానిక బీజేపీ నేతలతో కలిసి మీడియాతో మాట్లాడిన బండి సంజయ్
- శ్రీ తేజ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన బండి సంజయ్
- పరస్పర రాజకీయ విమర్శలను బంద్ చేయాలని కోరిన కేంద్ర మంత్రి
- తనకు చిన్న పిల్లలంటే చాలా ఇష్టమని పేర్కొన్న బండి సంజయ్
- ప్రతి ఒక్కరూ శ్రీతేజ్ సంపూర్ణంగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థించాలని కోరిన కేంద్ర మంత్రి

హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 22:

# మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే మాణిక్ రావు



**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 22:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్, బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఆదివారం ఒక వివాహ వేడుకల్లో పాల్గొని వచ్చే క్రమంలో బుర్దిపాడ్ కూడలి వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. అటువైపు నుండి కారులో వెళ్ళుతు..ఎమ్మెల్యే మాణిక్ రావు రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ మహిళలను చూసి వెంటనే కారు ఆపి ఆమెను ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటుకున్నారు. స్థానిక ఏరియా ఆస్పత్రి సుపెరిండెంట్ తో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అదేవిదంగా సిఐ తో మాట్లాడి సరైన దర్యాప్తు చేసి బాధితురాలుకు న్యాయం జరిగేలా చూడాలని సూచించారు.

# నిజామాబాద్ జిల్లాను వైద్య సేవల హబ్‌గా తీర్చిదిద్దాలి

- రాష్ట్ర వైద్యారోగ్య శాఖా మంత్రి దామోదర రాజనర్సింహ
- పీ.హెచ్.సీ, ఎం.సీ.హెచ్, క్రిటికల్ కేర్ యూనిట్లకు ప్రారంభోత్సవాలు
- ఉమ్మడి జిల్లాలో వైద్యారోగ్య శాఖ పనితీరుపై అధికారులతో సమీక్ష
- వచ్చే ఉగాది నాటికి పనితీరులో స్పష్టమైన మార్పు కనిపించాలని ఆదేశం
- వైద్యులు, సిబ్బంది ఖాళీలను భర్తీ చేస్తాం
- మౌలిక సదుపాయాల మెరుగుదలకు తక్షణ మంజూరీలు ఇస్తామని వెల్లడి
- విధులను విస్మరించి ప్రైవేట్ క్లినిక్ లు నిర్వహిస్తే ఉపేక్షించబోమని స్పష్టీకరణ
- సేవా భావంతో పనిచేస్తూ సర్కారీ వైద్యం పట్ల ప్రజలకు నమ్మకాన్ని పెంపొందించాలని డాక్టర్లకు మంత్రి ఉద్బోధ



**నిజామాబాద్, వెలుతురు డిసెంబర్ 22 :** ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా ప్రజలకు నాణ్యమైన వైద్యం అందిస్తూ నిజామాబాద్ జిల్లాను వైద్య సేవల హబ్ గా తీర్చిదిద్దాలని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ వైద్యాధికారులకు హితవు పలికారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో రూ. 38.75 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన ఎం.సీ.హెచ్, క్రిటికల్ కేర్ యూనిట్లను రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రారంభోత్సవాలు చేశారు. అందుబాటులోకి వచ్చిన నూతన వైద్య సేవలను పరిశీలించి, వైద్యాధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు కోటీ 56 లక్షల రూపాయల వ్యయంతో రెంజల్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని ప్రారంభించారు. నిజామాబాద్ లోని జిల్లా జనరల్ ఆసుపత్రిని సందర్శించి వివిధ విభాగాలను తనిఖీ చేశారు. రోగులను పలకరించి, వారికి అందుతున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. అనంతరం కాన్ఫరెన్స్ హాల్ లో నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో వైద్య సేవల స్థితిగతులపై వివిధ విభాగాల వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఒక్కో విభాగం వారీగా జీజీహెచ్ ద్వారా అందిస్తున్న వైద్య సేవలు, అందుబాటులో ఉన్న సదుపాయాలు, ఇంకనూ అవసరమైన సౌకర్యాలు, వైద్యులు, సిబ్బంది ఖాళీలు, వైద్య పరికరాల ఆవశ్యకత గురించి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమరాజ్ మంత్రి దృష్టికి తెచ్చారు. సదుపాయాలను మెరుగుపరుస్తూ, ప్రజలకు మరింత నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా సమీక్షలో పాల్గొన్న జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి, డాక్టర్ భూపతి రెడ్డి, ధన్పాల్ సూర్యనారాయణ గుప్త, రాకేష్ రెడ్డి తదితరులు కోరగా, మంత్రి సానుకూలంగా స్పందించారు. జీజీహెచ్, ఎంసీహెచ్ ఆసుపత్రులలో బోరు మోటార్ల ఏర్పాటుకు అవసరమైన వ్యయాన్ని తన నియోజకవర్గ కొత్త నిధుల నుండి మంజూరు చేస్తానని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ సమీక్ష సందర్భంగా ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ, వైద్య సేవల విషయంలో నిజామాబాద్ జిల్లాకు ఇదివరకు ఎంతో మంచి పేరు ఉండేదని, ప్రస్తుతం కూడా వైద్యులు, సిబ్బంది అందరూ అంకితభావం, నిబద్ధతతో పనిచేస్తూ పూర్వ ప్రతిష్టను పునరుద్ధరింపజేయాలని సూచించారు. ప్రభుత్వపరంగా ఎన్ని సదుపాయాలు కల్పించినా, వైద్య సేవల్లో లోపాలు ఉంటే ప్రయోజనం శూన్యంగా మారుతుందన్నారు. పేదలకు మెరుగైన సేవలు అందించడమే పరమావధిగా ప్రతి ఒక్కరు సేవా తత్పరతతో విధులు నిర్వర్తిస్తూ ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించాలని హితవు పలికారు. ప్రభుత్వ వైద్యులు విధులకు ఎగనామం పెట్టి ప్రైవేట్ క్లినిక్ లు, ప్రైవేట్ ప్రాక్టీస్ లకు పరిమితమైతే సహించే ప్రసక్తే లేదని మంత్రి స్పష్టం చేశారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో నిర్వహణపరమైన లోపాలను సరిదిద్దుకుని, వచ్చే ఉగాది నాటికి వంద రోజుల్లోపు పనితీరులో స్పష్టమైన మార్పు కనిపించేలా అంకితభావంతో పని చేయాలని సూచించారు. సబ్ సెంటర్ మొదలుకుని జిల్లా ఆసుపత్రులు, జీజీహెచ్ హాస్పిటల్ కు అవసరమైన అన్ని సదుపాయాలు తక్షణమే సమకూరుస్తామని, వైద్యులు, సిబ్బంది ఖాళీలను భర్తీ చేసి అధునాతన వైద్య పరికరాలను మంజూరు చేస్తామని అన్నారు. ఆయా ప్రాంత ప్రజల అవసరాలు, దూర భారం తదితర అంశాలను బట్టి రాష్ట్రంలో ఎన్ని ఆరోగ్య ఉప కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేసేందుకైనా ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. పేదలకు ఉచితంగా నాణ్యమైన వైద్యం అందాలన్న ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా వైద్యులు, సిబ్బంది సేవాభావంతో విధులు నిర్వర్తిస్తే సర్కారీ దవాఖానాల పట్ల ప్రజల్లో భరోసా పెరుగుతుందన్నారు. ముఖ్యంగా ఆదిలాబాద్ వంటి మారుమూల జిల్లాల వారు హైదరాబాద్ కు వెళ్లేందుకు దూరభారమైనందున మధ్యస్థంగా ఉన్న నిజామాబాద్ జిల్లాలో మెరుగైన వైద్య సేవలు అందించేలా వైద్యారోగ్య శాఖ పనితీరులో మార్పు రావాలని, నిజామాబాద్ జిల్లాను వైద్య సేవల హబ్ గా తీర్చిదిద్దాలని మంత్రి ఉద్బోధించారు. మందుల కొరత, వైద్య సేవలలో నిర్లక్ష్యం అనే ఫిర్యాదులు లేకుండా అంకితభావంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. నిజామాబాద్ జిల్లాకు వాస్క్యులర్ యాక్సెస్ సెంటర్, ట్రామా కేర్ యూనిట్, కాన్సర్ చికిత్స కేంద్రాన్ని వచ్చే మూడు, నాలుగు నెలల వ్యవధిలోనే మంజూరు చేసేందుకు చొరవ చూపుతానని తెలిపారు. సమీక్షా సమావేశంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్, డీఎంఈ డాక్టర్ వాణి, అదనపు కలెక్టర్ అంకిత్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, నుడా చైర్మన్ కేశ వేణు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ బాలికల హాస్టల్ ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే మాణిక్ రావు...

## జరిగిన ఘటనలో విద్యార్థిని మరణించడం చాలా బాధాకరం...



**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 22:** జహీరాబాద్ మండలం బూచినెల్లి మైనార్టీ బాలికల గురుకులంలో రాత్రి షాదిహా మెహరీన్ (14) రెండవ అంతస్తు మెట్ల రైలింగ్ నుంచి ప్రమాదవశాత్తు జారిపడి తీవ్రంగా గాయపడి మృతి చెందిన విషయం తెలుసుకున్న జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, డీసీఎంస్ చైర్మన్ శివ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరాసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మోగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఘటన స్థలానికి చేరుకొని హాస్టల్ ను ఆకస్మిక తనిఖీ చేసి ప్రమాద వివరాలను ఉపాధ్యాయులను మరియు విద్యార్థినిలను అడిగి తెలుసుకొన్నారు. ఘటన జరిగిన ప్రదేశాన్ని పరీక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో హాస్టల్ మెనూ ప్రకారం ఆహారం ఇస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ నిన్న రాత్రి జరిగిన ఘటనలో విద్యార్థిని మరణించడం చాలా బాధాకరమని పేర్కొన్నారు. జరిగిన ఘటనపై కేసు నమోదు చేసుకున్న చిరాగ్ పల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారని పేర్కొన్నారు. TMRIES ప్రిన్సిపాల్ సెక్రటరీ తో మాట్లాడి బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరఫున, మా పార్టీ తరపు అండగా ఉంటామని హామీచ్చారు. మృతి చెందిన విద్యార్థిని కుటుంబ సభ్యులకు ప్రభుత్వం తరపున ఎక్స్‌గ్రెసియా ప్రకటించి కుటుంబ సభ్యులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# "రద్దు చేసిన మూడు రైతంగా నల్ల చట్టాలను దొంగ చాటున తెచ్చిన నూతన మార్కెటింగ్ విధానాన్ని తీసుకురావడన్ని నిరసించండి

- నేడు డిసెంబర్ 23 అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయ ముందు ధర్నా జయప్రదం చేయండి.
- SKM, AIUKS జాతీయ నాయకులు వి ప్రభాకర్ పిలుపు

**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 22:** వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తుల నుండి రక్షించాలని పంట భూముల్లో రైతుల ఉసురుతీసే రైతువ్యతిరేక నల్లచట్టాలను రద్దుచేయాలనీ, రైతులను అన్ని రకాల పంటలకు మద్దతు ధరల చట్టాన్ని చేయాలనీ ఢిల్లీ నడిబొడ్డున 13నెలల్లో 700 మంది రైతులు ప్రాణ త్యాగం చేసి సాధించిన రైతు విజయాన్ని నరేంద్ర మోడీ నల్ల చట్టాలను దొంగ చాటున నూతన మార్కెటింగ్ విధానాన్ని తీసుకురావడం సిగ్గుచేటని వి ప్రభాకర్ దుయ్య బట్టారు. ఆదివారం నాడు హైదరాబాద్ లో సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో రైతు సంఘాల ఆధ్వర్యంలో డిసెంబర్ 23న దేశ వ్యాప్తంగా రైతు.,కార్మికు సంఘాల నిరసన కార్యక్రమం చేయాలనీ పోస్టర్ ఆవిష్కరణ సందర్భంగా అయన మాట్లాడుతూ. . రద్దు చేసిన నల్ల చట్టాలను ఇతర పేర్లతో తేవడం దేశం లో రైతులను లేకుండా చేయడమే అన్నారు.



నరేంద్ర మోడీ 3వ సారి అధికారం లో కి వచ్చిన తరువాత మరింత అప్రజాస్వామిక విధానలకు అడ్డు అదుపు లేకుండ పోయిందన్నారు ఇప్పటికి పేదలకు తగినంత ఆహారం దొరకడం లేదన్నారు బీజేపీ విధానాలు కొనసాగితే పేదలకు ఆహారం కష్టం మరే ప్రమాదం ఎంతో దూరం లో లేదన్నారు. సివిల్ సప్లయ్ ని రద్దు చేసే కుట్రలు చేస్తున్నారు. మోడీ రైతు వ్యతిరేక, ప్రజా వ్యతి రేఖ విధానాలను ఎండాకడదామని అయన పిలుపు నీచ్చారు రేపు జరుగబోయే కార్యక్రమం లో రైతు లు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమం skm నాయకులు పశ్య పద్మ, సాగర్, పి రామకృష్ణ, బి దేవారం, ఎస్ సురేష్, ఎస్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్, మీడియా సాక్షిగా దేశ ప్రజలకు

# అమిత్ షా బహిరంగ క్షమాపణ చెప్పాలి

- లేనిపక్షంలో దేశవ్యాప్త ఉద్యమాలు ఉధృతం చేస్తాం...
- సమతా సైనిక్ దళ్, బుద్దిస్ట్ సొసైటీ నాయకులు ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ...



**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 22:** సంగారెడ్డి జిల్లా పట్టణంలో గల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి సమతా సైనిక్ దళ్ మరియు బుద్దిస్ట్ సొసైటీ నాయకులు పూలమాలలు సమర్పించి బాబాసాహెబ్ అంబేద్కర్ ను ఘన నివాళు లర్పించి కేంద్ర హెూం శాఖ మంత్రి పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ నాయకులు



మాట్లాడుతూ ఈ దేశానికి అహర్నిశలు కృషిచేసి దేశ స్వతంత్ర ఉద్యమంలో మూడు రౌండ్ టేబుల్ సమావేశాల్లో పాల్గొని బ్రిటిష్ వారికి అంబేద్కర్ మేదస్సుతో ఒప్పించి దేశానికి స్వతంత్రం రావడానికి కీలకపాత్ర వహించిన అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాణంలో రాజ్యాంగ కమిటీ లో ఉన్న సభ్యులు వారి వారి వ్యక్తిగత కారణాలవల్ల కొందరు రాజధానికి దూరంగా ఉండడం మరికొందరు వ్యాపారంలో బిజీగా ఉండటంతో రాజ్యాంగ భారమంతా అంబేద్కర్ పైనే పడడంతో వారు ప్రపంచంలో ఉన్న అన్ని రాజ్యాంగాలను చదివి, అన్ని మాత గ్రంధాలను చదివి భారతదేశ భిన్న సంస్కృతుల దేశం ఈ దేశంలో అనేక కులాలు అనేక మతాలు అనేక ప్రాంతాలు అనేక భాషలు అనేక తెగలు ఇలా ఎన్ని ఉన్నా భిన్నత్వంలో ఏకత్వంగా ఈ దేశాన్ని ముందుకు నడిపించడానికి రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు ఆహర నిశలు కృషిచేసి భారత రాజ్యాంగం ద్వారా ఓటు హక్కును కల్పించి ఈ దేశంలో ధనిక బీద ఆడ మగ అనే భేదం లేకుండా అందరికీ సమాన అవకాశాలు కల్పించి చట్టసభలకు వెళ్లి అవకాశాన్ని కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అలాంటి అంబేద్కర్ చూపిన మార్గంలో వెళ్తున్న దేశాలు ప్రపంచంలో వీటోపార్లో ఉండడం చూస్తూనే ఉన్నాం అని వారన్నారు.

అంతేకాకుండా ఐక్యరాజ్యసమితి అంబేద్కర్ జన్మదినాన్ని వరల్డ్ నాలెడ్జ్ డే గా ప్రకటించడం అది భారతజాతికే గర్వకారణం అని నాయకులు మాట్లాడడం జరిగింది. అంత గొప్ప మహనీయునిపై రాజ్యాంగంపై చర్చ జరుగుతున్న సందర్భంలో అమీషా అంబేద్కర్ పేరు బదులుగా దేవుని పేరు స్మరిస్తే స్వర్గానికి వెళ్తారని కించపరచడం అది యావత్ జాతి ప్రజలను కించపరచడమేనని వారు మాట్లాడడం జరిగింది. వెంటనే పార్లమెంట్ సాక్షిగా మీడియా సాక్షిగా ఈ దేశ ప్రజలకు అమీత్ షా బహిరంగ క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో దేశవ్యాప్త ఉద్యమాలు ఉధృతం చేస్తామని వారిచరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమతా సైనికుల నాయకులు మరియు బుద్ధిస్తు సొసైటీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని అమిత్ షాకు వ్యతిరేక నినాదాలు చేస్తూ అంబేద్కర్ విగ్రహం నుండి బస్టాండ్ వరకు అక్కడ నుండి టౌన్ పోలీస్ స్టేషన్కు వెళ్లి ఫిర్యాదు చేశారు.

# నేటి విద్యార్థులే రేపటి భవిష్యత్తుకు పునాదులు











(మొదటి పేజీ తరువాయి..)
అనంతరం గవర్నర్ మాట్లాడుతూ విద్యార్థులలో స్వాగతం తనకు సంతోషాన్నిచ్చిందని, ఇక్కడి విద్యార్థినులు మౌంటెన్ టెకింగ్ చేసినట్లు విన్నానని అది తనకు సంతోషాన్నిచ్చిందని తెలిపారు. రెసిడెన్షియల్ పాఠశాలలు విద్యార్థినులకు బంగారు భవిష్యత్తు ఇవ్వాలని కోరుతున్నాం అన్నారు. నేటి కలలే రేపటి వాస్తవాలనీ, విద్యార్థులు కలలుకని వాటిని సహకారం చేసేందుకు కృషి చేయాలన్నారు. విద్యార్థినిలతో ఏర్పాటు చేసిన ముఖి ముఖి కార్యక్రమంలో వారు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. క్రీడల్లో తనకు బ్యాడ్మింటన్ క్రీడా అంటే ఇష్టమని, భారత మాజీ ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ తనకు ఆదర్శమని, నిరంతరం చదవడం రాయడంపైనే ఆసక్తి చూపుతానని పుస్తకాలే తనకు నేస్తం అన్నారు. నేటి విద్యార్థులే రేపటి భవిష్యత్తుకు పునాదులని వారు సమస్యలను అధిగమిస్తూ లక్ష్యాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు, ఎమ్మెల్సీ షేరి సుభాష్ రెడ్డి, కలెక్టర్ రాహుల్ రాజ్, డిప్యూటీ కలెక్టర్ నగేష్, జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, మాజీ జడ్పిటిసి మేఘమాల సంతోష్ కుమార్, ఎంపీపీ మంజుల కాశీనాథ్, తహసిల్దార్ గఫర్ మియా, ఎంపీడీవో కృష్ణవేణి, ఎస్సై గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన విద్య, వైద్యం, సామాజిక భద్రత కల్పించడమే ప్రభుత్వ ధ్యేయం

(మొదటి పేజీ తరువాయి..)
నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆదివారం రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ లాంఛనంగా ప్రారంభించారు. అంతకుముందు హెలికాప్టర్ ద్వారా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం హెలిప్యాడ్ వద్దకు చేరుకున్న మంత్రి దామోదర రాజనర్సింహ, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ లను ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, డాక్టర్ భూపతి రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ తదితరులు పుష్పగుచ్చాలు అందించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజలకు మెరుగైన విద్య వైద్యం అందుబాటులోకి తెస్తూ సామాజిక భద్రత కల్పించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. నిజామాబాద్ జిల్లా రెంజల్ మండల కేంద్రంలో రూ. కోటి 56 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని మంత్రి దామోదర రాజనర్సింహ ఆదివారం అట్టహాసంగా ప్రారంభోత్సవం చేశారు. ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ...., ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్య, వైద్యం, సామాజిక భద్రతను ప్రజలకు కల్పించాలనే ప్రధాన లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గ నిర్దేశంలో ముందుకెళ్తున్నామని అన్నారు. ఇందులో భాగంగానే ఆయా ప్రాంతాల అవసరాలను బట్టి ఆరోగ్య ఉప కేంద్రాలు, పీహెచ్సీలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రులను ఏర్పాటు చేస్తూ, పీ.హెచ్.సీలను సీ హెచ్ సీలుగా అప్ గ్రేడ్ చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఇంకనూ 300 పైచిలుకు హెల్త్ సబ్ సెంటర్లు, 170 వరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు



చేయాల్సిన అవసరం ఉందని గుర్తించామన్నారు. గ్రామీణ మారుమూల ప్రాంతాలతో పాటు ఆదివాసి ప్రాంతాలలో వీటి ఏర్పాటుకు తొలి ప్రాధాన్యత ఇస్తామని మంత్రి తెలిపారు. అత్యవసర సమయాలలో అన్ని ప్రాంతాల ప్రజలకు ప్రాథమిక చికిత్స అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంతో తమ ప్రభుత్వం ఇటీవలే 213 నూతన అంబులెన్స్ లను ప్రజలకు అంకితం చేసిందని గుర్తు చేశారు. ఇంకనూ మరో 85 వరకు అంబులెన్స్ లను అందుబాటులోకి తెస్తామని వివరించారు. 102 అమ్మఒడి వాహనాలు కూడా ఆయా ప్రాంతాలకు సమకూరుస్తామని అన్నారు. రోడ్డు ప్రమాదాలలో గాయపడిన క్షతగాత్రుల ప్రాణాలను కాపాడేందుకు వీలుగా జాతీయ రహదారులపై ప్రతి 35 కిలోమీటర్లకు ఒక ట్రామా కేర్ సెంటర్ ను ఏర్పాటు చేస్తామని, వాటికి అంబులెన్స్ లను అనుసంధానం చేస్తామని తెలిపారు. నిజామాబాద్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలకు క్యాన్సర్ చికిత్స కేంద్రాలతో పాటు వాస్క్యులర్ యాక్సెస్ సెంటర్ లు ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉందని గుర్తించామన్నారు. వైద్య సేవల కోసం పేద ప్రజలు అప్పుల పాలు కాకుండా, అభద్రతాభావానికి గురికాకుండా వారికి అన్ని విధాలుగా ఆరోగ్య భద్రత కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపడుతోందని అన్నారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అన్ని ప్రాంతాల్లో అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్యం అందేలా ప్రతి చోట సరిపడా వైద్యులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా 90% వరకు ఖాళీలను భర్తీ చేస్తున్నామని వివరించారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని ఐదు లక్షల నుండి 10 లక్షల రూపాయల వరకు పెంచుతూ, అనేక రకాల చికిత్సలను కొత్తగా ఆరోగ్యశ్రీ జాబితాలో చేర్చడం జరిగిందన్నారు. అదనపు లేబరేటరీలను ఏర్పాటు చేస్తూ, డ్రగ్ ఇన్స్పెక్టర్లు, ఫుడ్ ఇన్స్పెక్టర్లను నూతనంగా నియమిస్తున్నామని వివరించారు. అవసరం అయిన చోట ఐవీఎఫ్ సెంటర్లను కూడా నెలకొల్పుతున్నామని మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. ప్రజా సంక్షేమం, వారి ఆరోగ్య భద్రతే లక్ష్యంగా ముందుకెళ్తున్న తమ ప్రభుత్వానికి ప్రజలు అండదండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ, శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి, డాక్టర్ భూపతి రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, నుడా చైర్మన్ కేశ వేణు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## మాచ్నూర్ గ్రామంలో ఘనంగా శ్రీ మల్లికార్జున స్వామి జాతర...

- పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్ రావు



**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 22:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలాసం మాచ్నూర్ గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి వారి జాతర మహోత్సవంలో జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, డీసీఎంస్ చైర్మన్ శివ కుమార్, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝురసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, ఎస్సీ సెల్ అధ్యక్షులు బండి మోహన్, మాజి కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయ చైర్మన్ నర్సింహ గౌడ్ లతో కలిసి స్వామివారిని దర్శించుకుని ప్రజలందరినీ చల్లగా చూడాలని, సుఖశాంతులతో వర్ధిల్లాలని ప్రార్థించారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

(మొదటి పేజీ తరువాయి..)
ఉందని చెప్పారు,ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్థిక పరిస్థితి చూసిన తర్వాత తెలంగాణ రాష్ట్ర ఏర్పడినప్పుడు మేము మిగులు బడ్జెట్ తో అప్పగిస్తే ఇప్పుడు అప్పుల కుప్పగా మార్చారని విమర్శించారు, స్వాతంత్రం వచ్చినప్పటి నుండి 60 వేల కోట్ల అప్పు ఉంటే ఆరున్నర లక్షల కోట్ల అప్పు అయిందని మంత్రి అన్నారు,ఇంత అప్పు చేశారు ఏమైంది జీతాలు పెన్షన్లు ఒకటో తారీకు ఇచ్చారా అంటే అదీ లేదని న్నారు ,గ్రామ పంచాయతీల బిల్లులు కట్టారా, కాంట్రాక్టుల బిల్లులు చెల్లించారా.ఏం చేశారని ప్రశ్నించారు, ఇంత ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రెండు లక్షల లోపు రైతు రుణమాఫీ పూర్తి చేసామన్నారు,నూతన మార్కెట్ పాలకవర్గాలు రైతు సమస్యలను దృష్టిలో పెట్టుకొని సేవ చేయాలని మంత్రి సూచించారు, గ్రామాల్లో 90% కుటుంబాలు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పొందుతున్నారాని తెలిపారు, మహిళలు ఇప్పటివరకు 4000 కోట్ల రూపాయల విలువైన ఉచిత ప్రయాణం చేశారని మంత్రి పేర్కొన్నారు,500 రూపాయల గ్యాస్ సిలిండర్ వస్తుంది,గ్రామాల్లో సాంకేతికంగా ఇందిరమ్మ ఇల్ల సర్వే జరుగుతుందన్నారు,రాష్ట్ర వ్యాప్తంగా పారదర్శకంగా అర్హత ఉన్న వారికే ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని మంత్రి ప్రభాకర్ తెలిపారు,ఇక్కడ తప్పు జరిగిన ప్రభుత్వం చూస్తూ ఊరుకోదన్నారు,10 సంవత్సరాలు అధికారంలో ఉండి ముంపు గ్రామాల సమస్యలు పరిష్కరించలేకపోయారు కుటుంబమంతా ఇక్కడ ప్రాతినిధ్యం వహించి కనీసం న్యాయం చేయలేకపోయారని మంత్రి పొన్నం ఆరోపించారు, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ,నేనుపద్మశాలిలకు సంబంధించిన సమస్యలు,రైతులకు సంబంధించిన సమస్యలు, వేములవాడ దేవాలయ అభివృద్ధి,కలికోట సూరమ్మ ప్రాజెక్టు, ముంపు ప్రాంత బాధితుల సమస్యలపై రిక్వెస్ట్ చేసి అన్ని పనులు చేస్తున్నామన్నారు,

### ప్రభుత్వాన్ని బదనం చేసే ప్రయత్నం చేస్తున్నారు

ఈ ప్రభుత్వాన్ని కాపాడుకొని భవిష్యత్తు నాలుగు సంవత్సరాలు ప్రజలకు సేవ చేసే విధంగా ప్రభుత్వాన్ని విమర్శిస్తుంటే మీరు చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని విజయాలు సాధించాలని కోరారు, పార్లమెంట్ ఎన్నికల్లో సరైన ఫలితాలు సాధించలేకపోయాం రచ్చబండ దగ్గర కూర్చుని పదేళ్లలో మీరు ఏం చేశారు చర్చ చేయండి 33 మెడికల్ కాలేజీ ల బదులు 33 వాట్సఅప్ యూనివర్సిటీలు పెట్టుకుంటే బాగుంటుందని కేటీఆర్ అన్నారు ,చిన్న తప్పు ఏం చేయకపోయినా దానిని భూతద్దంలో పెట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.

### అందరు అప్రమత్తంగా ఉండాలి

ముఖ్యమంత్రి ,మంత్రులు నిరంతరం శ్రమిస్తున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అన్ని పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు, ఎక్కడైనా అభద్రతాభావం ఉంటే అన్ని రకాలుగా ధైర్యం ఇవ్వాలి 28వ తేదీ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక దినోత్సవం అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలన్నారు, సీనియర్ సిటిజన్స్ కి సన్మానం చేయాలని అన్నారు,500 వరి బోనస్ విస్తృత ప్రచారం కల్పించాలని విజ్ఞప్తి చేస్తు మంత్రి పొన్నం ప్రభాకర్ కొత్త పాలకవర్గానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తోపాటు నూతన మార్కెట్ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు,

## అల్లు అర్జున్ వచ్చేందుకు థియేటర్ వాళ్ల దరఖాస్తు చేస్తే తిరస్కరించాం : సీపీ

**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 22:**
సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనపై హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ స్పందించారు. అల్లు అర్జున్ వచ్చేందుకు థియేటర్ వాళ్ల దరఖాస్తు చేస్తే తాము తిరస్కరించామని చెప్పారు. అయితే, అనుమతి లేదన్న విషయాన్ని థియేటర్ వాళ్లు అల్లు అర్జున్ కు చెప్పారో, లేదో తెలియదని అన్నారు. ఈ సందర్భంగా... అల్లు అర్జున్ పుష్ప-2 ప్రీమియర్ షో సందర్భంగా ప్రజలకు వాహనం పైనుంచి అభివాదం చేస్తూ ముందుకు సాగుతున్న వీడియోను కూడా సీపీ విడుదల చేశారు. ఇది చూసిన తర్వాతైనా మీకు అర్థం కావడంలేదా? అని వ్యాఖ్యానించారు.సంధ్య థియేటర్ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని, ఈ కేసులో న్యాయపరమైన సలహాలు తీసుకుని ముందుకు వెళతామని చెప్పారు. తొక్కిసలాట వేళ... థియేటర్ లో ఉన్న అల్లు అర్జున్ వద్దకు వెళ్లేందుకు పోలీసులు తీవ్రంగా కష్టపడాల్సి వచ్చిందని తెలిపారు. ఆ రోజున విధుల్లో ఉన్న పోలీసు అధికారులతోనూ సీపీ తన ప్రెస్ మీట్లో మాట్లాడించారు. అక్కడున్న రెండు థియేటర్లకు ఒకటే ఎంట్రీ, ఎగ్జిట్ ఉన్నందున అల్లు అర్జున్ ను రావొద్దని చెప్పామని ఓ పోలీసు అధికారి స్పష్టం చేశారు. ఆ సమయంలో జరిగిన తొక్కిసలాటలో తాను కూడా చనిపోతానేమో అనుకున్నానని వెల్లడించారు. తొక్కిసలాట విషయాన్ని అల్లు అర్జున్ మేనేజర్ కు తెలియజేశామని... ఓ మహిళ చనిపోయింది, బాలుడు ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడని చెప్పామని వివరించారు. కానీ, అల్లు అర్జున్ వద్దకు మేం వెళ్లేందుకు ఆ మేనేజర్ ఒప్పుకోలేదని స్పష్టం చేశారు. అల్లు అర్జున్ అక్కడ్నించి వెళ్లిపోకుంటే పరిస్థితి చేయి దాటిపోతుందని చెప్పామని, అయినప్పటికీ వినిపించుకోలేదని, సినిమా మొత్తం చూసి వెళ్లడానికే అల్లు అర్జున్ నిర్ణయించుకున్నారని ఆరోపించారు. దాంతో, డీసీపీ వెళ్లి చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారని ఆ పోలీసు అధికారి వెల్లడించారు.

# అల్లు అర్జున్ కు కేంద్ర మంత్రి బండి సంజయ్ బాసట

- హాస్టళ్లలో పురుగుల అన్నం తిని, పాముకాటుకు గుర్రై నిత్యం చనిపోతుంటే మీరెన్నడైనా బాధ్యత వహించారా?
- మీకో న్యాయం.... ఇతరులకు ఒక న్యాయమా?
- ఇకనైనా రేవంత్ రెడ్డి కక్ష సాధింపు చర్యలను వీడాలి
- లేనిపక్షంలో బీఆర్ఎస్ కు పట్టిన గతే కాంగ్రెస్ కు పడుతుంది
- ఇంకా దారుణమైన విషయం ఏమిటంటే
- మీ సొంత ఊరు కొండారెడ్డిపల్లెలో మీ సోదరుల వేధింపులు భరించలేక చనిపోతున్నానని మాజీ సర్పంచ్ మరణ వాంగ్మూలం రాసి మరణించారు.
- ఆనాడు మీ సోదరులను ఎందుకు అరెస్ట్ చేసి జైల్లో వేయలేదు?
- మీకు, మీ కుటుంబానికి ఒక న్యాయం? ఇతరులకు మరో న్యాయమా?"





**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 22:**
జాతీయ అవార్డు గ్రహీత, పాన్ ఇండియా స్టార్ అల్లు అర్జున్ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్న తీరు ఆయన స్థాయికి ఏ మాత్రం సరికాదు. అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు అల్లు అర్జున్ వ్యక్తిత్వాన్ని హననం చేసేలా ఉన్నాయి. అదే సమయంలో తెలుగు సినిమా ఇండస్ట్రీని దెబ్బతీసేలా ఉన్నాయి. తెలుగు సినిమా ఇండస్ట్రీని పాన్ ఇండియా లెవెల్ కు తీసుకెళ్లడంలో అల్లు అర్జున్ సహా తెలుగు నటీనటులు, దర్శక నిర్మాతలు చేస్తున్న కృషి మరువలేం. అయినప్పటికీ పనిగట్టుకుని అల్లు అర్జున్ ను, సినిమా ఇండస్ట్రీని దెబ్బతీసేందుకు సీఎం స్థాయి వ్యక్తి యత్నించడం, పవిత్రమైన శాసనసభను వేదికగా మార్చుకోవడం అత్యంత బాధాకరం. 'సంధ్య' థియేటర్ ఘటనలో మహిళ మరణించడాన్ని ప్రతి ఒక్కరూ ఖండించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆమె కుమారుడు త్వరగా కోరుకోవాలని కోరుతూ ఆ కుటుంబానికి బాసటగా నిలిచారు. ఈ సమస్య ముగిసిన తరువాత కూడా ప్రజా సమస్యలను దారి మళ్ళించేందుకు కావాలనే సీఎం మళ్లీ ఆ సమస్యను తెరపైకి తేవడం విడ్డూరం. ఎలాంటి రాజకీయ విలువలు లేని ఎంఐఎం వాళ్లతో శాసనసభలో ప్రశ్న అడిగించుకుని మరీ సమాధానం ఇవ్వడం సిగ్గు చేటు. ఎంఐఎం ఐరన్ లెగ్ పార్టీ.

అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీ పంచన చేరి ఆర్థిక ప్రయోజనం పొందడం ఒవైసీ సోదరులకు అలవాటే. గతంలో బీఆర్ఎస్ పంచన చేరి ఆ పార్టీని నిండా ముంచారు. ఇప్పుడు కాంగ్రెస్ పంచన చేరారు. కాంగ్రెస్ కు అదే గతి పడుతుంది.

పోలీసులకు సమాచారం ఇచ్చిన తరువాతే సంధ్య థియేటర్ కు వచ్చినట్లు అల్లు అర్జున్ చెబుతున్నారు. అయినప్పటికీ సినిమా వాళ్లకు మించి ముఖ్యమంత్రి గారు అసెంబ్లీ సాక్షిగా సినిమా తరహాలో స్టోరీ అల్లడం విస్మయం కలిగిస్తోంది. నిజానికి సినిమా ఓపెనింగ్ రోజు అగ్ర హీరోలంతా ఆర్టీసీ క్రాస్ రోడ్ కు రావడం 50 ఏళ్లుగా షరా మామూలే. పైగా పాన్ ఇండియా సినిమా బెన్ ఫిట్ షోకు భారీ ఎత్తున ప్రేక్షకులు రావడం కూడా సాధారణమే.

ఈ విషయం తెలిసి కూడా ముందస్తు రక్షణ ఏర్పాట్లు చేయకపోవడం ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యమే. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి అమాయక మహిళ బలై, ఆమె కుమారుడు చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతుంటే.... ఆ తప్పును ఇతరులపై నెట్టడటం సిగ్గు చేటు. పగబట్టినట్లుగా అల్లు అర్జున్ ను అరెస్ట్ చేయడంతోపాటు హైకోర్టు బెయిల్ ఇచ్చినా ఒక రాత్రంతా జైల్లోనే ఉంచడం కాంగ్రెస్ ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలకు నిదర్శనం. తన ప్రమేయం లేకపోయినా అల్లు అర్జున్ ను అరెస్ట్ చేయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి సూటి ప్రశ్న వేస్తున్నా. "మీ ఆధ్వర్యంలో నడిచే ప్రభుత్వ గురుకులాల్లో విషాహారం తింటూ విద్యార్థులు చనిపోతుంటే మీరెందుకు బాధ్యత వహించడం లేదు? మీ ప్రభుత్వ నిర్లక్ష్యంవల్ల సంక్షేమ హాస్టళ్లలో పురుగుల అన్నం తిని, పాము కాటుకు గురై నిత్యం విద్యార్థినీ విద్యార్థులు ఆసుపత్రుల పాలై చనిపోతుంటే మీతోపాటు బాధ్యులైన వారిపై ఎందుకు కేసులు పెట్టడం లేదు? మీకు ఒక న్యాయం? ఇతరులకు ఒక న్యాయమా?" ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అల్లు అర్జున్ తోపాటు సినిమా ఇండస్ట్రీ విషయంలో కక్ష సాధింపు చర్యలను వీడాలి. చట్టం చేతుల్లో ఉందని ఇష్టమొచ్చినట్లుగా వినియోగించాలని చూస్తే కేసీఆర్ ప్రభుత్వానికి పట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పడుతుందని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాను. ఇంకా దారుణమైన విషయం ఏమిటంటే.... మీ సొంత ఊరు కొండారెడ్డిపల్లెలో మీ సోదరుల వేధింపులు భరించలేక చనిపోతున్నానని మాజీ సర్పంచ్ మరణ వాంగ్మూలం రాసి మరణించారు. ఆనాడు మీ సోదరులను ఎందుకు అరెస్ట్ చేసి జైల్లో వేయలేదు? మీకు, మీ కుటుంబానికి ఒక న్యాయం? ఇతరులకు మరో న్యాయమా?"

## సినీ ప్రముఖుల ఇండ్లపై దాడిని ఖండించిన సీఎం రేవంత్ రెడ్డి..!





**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 22:**
సినీ ప్రముఖుల ఇండ్లపై దాడి చేయడాన్ని సీఎం సీఎం రేవంత్ రెడ్డి ఖండించారు. రాష్ట్రంలోనూ శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో పోలీసులు కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఈ విషయమై తగు చర్యలు తీసుకోవాలని డీజీపీ, నగర పోలీస్ కమిషనర్‌లను ఆదేశిస్తున్నట్లు ఆదివారం 'ఎక్స్ (మాజీ ట్విట్టర్)'లో చేసిన పోస్టులో తెలిపారు. ఈ విషయంలో ఎలాంటి అలసత్వాన్ని సహించేది లేదని స్పష్టం చేశారు. అలాగే సంధ్య థియేటర్ ఘటన విషయంలో సంబంధం లేని పోలీసులు స్పందించవద్దని పేర్కొన్నారు. ఇతర సిబ్బంది స్పందించకుండా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొందరు ఓయూ జేఏసీ నాయకులు జుబ్లీ హిల్స్‌లోని అల్లు అర్జున్ ఇంటికి వెళ్లి విధ్వంసం సృష్టించిన నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది.

## అల్లు అర్జున్ నివాసంపై దాడి వెనకున్నది కాంగ్రెస్ పార్టీయేనా? : కిషన్ రెడ్డి

**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 22:**





హైదరాబాదులో అల్లు అర్జున్ నివాసంపై విద్యార్థి సంఘాల నేతలు రాళ్ల దాడికి పాల్పడడం పట్ల కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి స్పందించారు. అల్లు అర్జున్ నివాసంపై రాళ్ల దాడి ఘటన రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో శాంతిభద్రతలు దిగ్భ్రాంతికర రీతిలో క్షీణించాయన్న వాస్తవాన్ని ఎత్తిచూపుతోందని పేర్కొన్నారు. పౌరుల భద్రతకు భరోసా ఇవ్వడంలోనూ, వారికి రక్షణ కల్పించడంలోనూ పాలకుల అసమర్థత ప్రతిఫలిస్తోందని విమర్శించారు. నటులను, చిత్రపరిశ్రమను టార్గెట్ చేయడం అనేది తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కనిపిస్తున్న ప్రమాదకర ధోరణి అని కిషన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. అల్లు అర్జున్ నివాసంపై దాడి వెనకున్నది కాంగ్రెస్ పార్టీయేనా? ఇది కాంగ్రెస్ ప్రోత్సాహంతో జరిగిన దాడేనా? అని సందేహం వెలిబుచ్చారు. ఈ మేరకు దాడి వీడియోను కూడా కిషన్ రెడ్డి పంచుకున్నారు.

## ముఖ్యమంత్రికి అల్లు అర్జున్ వెంటనే క్షమాపణ చెప్పాలి : మంత్రి కోమటిరెడ్డి

**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 22:**
టాలీవుడ్ హీరో అల్లు అర్జున్ నిన్న ప్రెస్ మీట్ లో చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పందించారు. రేవంత్ రెడ్డి అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలపై ఎదురుదాడిగా మాట్లాడడం సరికాదని అన్నారు. ముఖ్యమంత్రికి అల్లు అర్జున్ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తన ఇమేజ్ ను దెబ్బతీశారని అల్లు అర్జున్ మాట్లాడుతున్నారని... బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు తన లీగల్ టీమ్ ఒప్పుకోవడం లేదని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని కోమటిరెడ్డి విమర్శించారు. తెలంగాణలో ఇకపై బెనిఫిట్ షోలు ఉండవని మంత్రి స్పష్టం చేశారు.

# రోడ్లపై నిద్రిస్తున్న నిరాశ్రయులకు బ్లాంకెట్స్ అందచేసిన డా,, పెండెం కృష్ణ కుమార్








**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 22:**
రాత్రి పూట దిల్సుఖ్ నగర్, కొత్తపేట, ఎల్బీ నగర్, మన్సూరాబాద్, నాగోల్, మలక్ పేట, కోటి, అబిడ్స్ తదితర ప్రాంతాల్లో రోడ్లపై నిద్రిస్తున్న వారికి చలిని తట్టుకోవడం కొరకు గిన్నిస్ వరల్డ్ రికార్డ్ హెూల్డర్ , విభిన్న పాత్రాభినయ కళాకారులు, 400 పాత్రల నటుడు, రచయిత, సోషల్ వర్కర్ , పర్యావరణవేత్త డా,, పెండెం కృష్ణ కుమార్ బ్లాంకెట్లను అందచేశారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ఇవ్వడం జరిగింది. మానవ దృక్పథంతో ప్రతి ఒక్కరం సేవాతత్వం అలవర్చుకోవాలని కోరారు. డా,, పెండెం కృష్ణ కుమార్ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ హెూల్డర్ (4 టైమ్స్), విభిన్న పాత్రాభినయ కళాకారులు 400 రోల్స్ యాక్టర్, రచయిత, సోషల్ వర్కర్, పర్యావరణవత్త